TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 74 | బుధవారం, ఏప్రిల్ 08, 2026 , | పేజీలు - 08 | వెల : 4/-

# తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో

## కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు



**హైదరాబాద్ :** కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారుమోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది : తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్?ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నాన న్నారు. చర్చకు సిద్ధం : పినరయి విజయన్? కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్‌షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ దిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్ మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు.


### బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో

# ఆ దేవుడికే తెలుసు



**కోల్‌కతా:** కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్?కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్‌పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి."ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్‌నాథ్ ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.కేంద్రంపై టీఎంసీ ఫైర్‌మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది.

### ఇరాన్‌కు ట్రంప్ తుది హెచ్చరిక ఈ రాత్రితో అంతం తప్పదా?



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ దేశానికి సంబంధించి అత్యంత భయంకరమైన హెచ్చరిక జారీ చేశారు. ఈ రాత్రికే ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని, దాన్ని మళ్ళీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని ఆయన తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. గత 47 ఏళ్లుగా ఇరాన్‌లో కొనసాగుతున్న అణచివేత, అవినీతికి ఈ రాత్రితో ముగింపు పలుకుతామని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, ఇది జరగాలని తాను కోరుకోకపోయినా తప్పడం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారింది



**హైదరాబాద్ :**తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రం నుంచి ఆరుగురు వ్యక్తులు ఉద్యమంలో ఉన్నారని, వారు కూడా బయటకు రావాలని కోరుతున్నామన్నారు. కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టలు ప్రాంతం చాలా కాలం పాటు అభివృద్ధికి దూరమైందన్నారు. గూడేల్లో ఉన్నవారికి కనీస సౌకర్యాలు అందలేదన్నారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వం తరఫునుంచి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఏర్పడిందన్నారు.ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అత్యంత కీలకమని తెలిపారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణతో కలిసి డీజీపీ పర్యటించారు. కర్రెగుట్టల్లోని పామునూరు పోలీస్ ఔట్ పోస్ట్‌కు భూమిపూజ చేశారు. ఇంటర్ ఏజెన్సీ కోఆర్డినేషన్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో రోడ్లు వేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి : కర్రెగుట్టలు ప్రాంత అభివృద్ధికి అటంకంగా ఉన్న సమస్య చాలా వరకు తీరిపోయిందని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి దూరమైన ప్రాంతాలను మిగతా ప్రపంచంతో అనసంధానం చేయాలని, అలా చేస్తేనే ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకుంటాయని కేంద్ర, రాష్ట్రాలు భావించాయని తెలిపారు. ఏ ప్రాంతం అయిన బాగుండాలంటే మౌలిక వసతులు, భద్రత బాగుండాలన్నారు.కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టల్లో అభివృద్ధికి దూరమైందని, ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్ముందు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ నక్సల్స్? విముక్త ప్రాంతంగా మారిందని వివరించారు. పామునూరు గ్రామస్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, సోలార్ లాంతర్లను డీజీపీ పంపిణీ చేశారు. అటవీ చట్టాలను ఉల్లంఘించకుండా కర్రెగుట్టల్లో రోడ్లు వేస్తున్నామని ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశం ఉందన్నారు."మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉండటం వల్ల కర్రెగుట్టలు చాలా కాలం పాటు అభివృద్ధికి దూరంగా ఉండిపోయింది. కనీస సౌకర్యాలైన రోడ్లు, వీధిలైట్లు లాంటివి లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. నక్సల్స్? దాదాపు అంతరించడంతో అభివృద్ధి దిశగా పడుతున్నాయి. బాహ్యప్రపంచంతో అనుసంధానం ఏర్పరిచేందుకు రోడ్లు ఉపయోగపడతాయి. అందులో భాగంగానే ఇక్కడ రోడ్లు వేయడం జరిగింది. ఇప్పటి వరకు 13 కి.మీ రోడ్ల నిర్మాణం పూర్తయింది "– శివధర్ రెడ్డి, తెలంగాణ డీజీపీ

# బీజేపీ అధికారంలోకి రాగానే

## దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం



**అసోం :**ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోం ను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్ని కల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిప క్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు."రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబా టుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరి గా ఏరిపారేస్తాం.చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్ అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ–ఎన్‌డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్ షా అన్నారు.మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహంమరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్?ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్‌ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్ఎస్ఎస్‌ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్

### మోదీ నాయకత్వంలో అణు రంగంలో

# దూసుకుపోతున్న భారత్



**అమరావతి, ఏప్రిల్ 07:** దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు.తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీని ఒక దార్శనిక, బలమైన నాయకుడిగా ప్రశంసించారు. భారతదేశానికి "సరైన సమయంలో సరైన నాయకుడు" అని ఆయనను అభివర్ణించారు. భారతదేశాన్ని ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దడంలో, అభివృద్ధి చెందిన దేశంగా లక్ష్యంగా పెట్టుకోవడంలో, మరియు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి "డబుల్–ఇంజిన్" మద్దతు అందించడంలో మోదీ పాత్రను నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు.ప్రధాని మోదీపై చంద్రబాబు నాయుడు అభిప్రాయాలలోనిదార్శనిక నాయకత్వం: మోదీ నాయకత్వం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిందని, ఇది భారతదేశ ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్‌ను పెంచి, దేశానికి గర్వకారణమని నాయుడు విశ్వసిస్తున్నారు.ఏపీకి మద్దతు: ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధిలో మరియు ?2.08 లక్షల కోట్ల విలువైన ప్రధాన అందిస్తున్న అచంచలమైన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు.దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

### మళ్లీ అధికారంలోకి రావాలంటే

# సైనికుల్లా పని చేయాలి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07:** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండె కాయ గ్రామాల్లో ఉందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని గుర్తు చేశారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్ ఇచ్చామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు.. నిధులు.. నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలను టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు.

# రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా..

# సింగిల్ డిజిట్‌కే కాంగ్రెస్ పరిమితం



**హైదరాబాద్, ఏప్రిల్ 07:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు.పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేం దుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు.

# ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**- పులుసు బొంత ప్రాజెక్టుని నిర్మించి సీతారామ ప్రాజెక్టు అనుసంధానం చేయాలి... జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పిలుపు**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**



మణుగూరు ప్రాంతంలో సుమారు 20వేల ఎకరాల కు సేద్యంలోకి రావడానికి ఉపయోగపడే పులుసు బొంత ప్రాజెక్టును తక్షణం నిర్మించి సీతారామ ప్రాజెక్టుని అనుసంధానం చేయడం వలన రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని, అదేవిధంగా కొత్తగూడెం కేంద్రంలో ఏప్రిల్ 23 24 25 తేదీలలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు.
మంగళవారం మణుగూరులో స్థానిక శ్రామిక భవన్లో జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో 50 శాతం మందికి పైగా వ్యవసాయం పైన ఆధారపడుతున్నారని అటువంటి ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు ఇటీవల బడ్జెట్ లో 53 లక్షల కోట్లతో ప్రవేశపెడితే 50 శాతం మంది గా ఉన్న వ్యవసాయానికి కేవలం లక్ష అరవై వేల కోట్లు కేటాయించడం వ్యవసాయాన్ని దెబ్బ తీయడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయటం కోసం విద్యుత్ సవర్ణ చట్టం ఎరువులపై సబ్సిడీని ఎత్తివేయడం యూరియాని రైతులుకి అందుబాటులో లేకుండా చేయడం రైతులు బీమా సౌకర్యం లేకుండా చేయటం వంటివి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని దానివల్ల రైతాంగం దివాలా దేశ పరిస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులకి అర్థం కాని అందుబాటులో లేని యాప్లు తీసుకొచ్చి వాటి ద్వారా ఎరువులు కి కొనుగోలు అమ్మకాలు జరిగేటట్లు తీసుకురావడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ నామాకరణ పేరుతో మా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పున్నప్పటికీ బడ్జెట్లో కేటాయింపులు మాత్రం అరకొరగా కేటాయింపులు జరపటం రైతులు మోసం చేయడం తప్ప మరొకటి కాదని ఆయన చెప్పారు. సంవత్సరానికి రెండు విడతల్లో రైతు భరోసా ఆరు దఫాలుగా ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం రెండు దఫాలు ఇచ్చి చేతులు దొరుకుతుందని రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 50% మాత్రమే అమలు చేసి పూర్తిగా అమలు చేసిన అని చెప్పేసి తప్పుడు ప్రచారం చేయడం రైతాంగాన్ని దెబ్బతీయటం తప్ప ఇంకోటి కాదని ఆయన పేర్కొన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తారంగా సాగవుతున్న పామాయిల్ పంటకి తగ్గట్లు పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలని అందుకు అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ 30 టన్నుల నుంచి 60 టన్నుల సామర్థ్యానికి పెంచాలని అప్పారావుపేట ఫ్యాక్టరీ 60 టన్నుల నుంచి ఆధునిక టెక్నాలజీతో ఆధునికరించాలని ఆయన డిమాండ్ చేశారు ఇక్కడ శుద్ధి చేసిన ముడి ఆయిల్ని సిద్దిపేటకు తీసుకుపోకుండా ఇక్కడే రిఫైనరీ సెంటర్ ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు పట్టా అక్కులేని వాడు సాగుదారులకి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు జిల్లాలో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని అందుకు ఒకే దఫాలో నిర్మాణం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు లింకు కెనాల్సు బ్రాంచ్ కెనాల్సు, కొరకు పూసేకరణ చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. మణుగూరు ప్రాంతంలో పులుసుబంత ప్రాజెక్టు నిర్మిస్తే సుమారు 20 వేలు ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం ఉంటుందని సీతారామ ప్రాజెక్టు నుండి గతంలో సర్వే చేసిన దాని ప్రకారం పులుసు బొంత కు అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు దేశవ్యాప్తంగా వ్యవసాయానికి ఎదురవుతున్న సవాళ్లపైన మూడవ రాష్ట్ర మహాసభల్లో కూలంకషంగా చర్చించి రైతాంగ ఉద్యమాల్ని బలోపేతం చేయడానికి కార్యచరణ రూపొందించడానికి అందుకు కావలసిన తీర్మానాలు రూపకల్పనకు ఈ మహాసభలను వేదిక ఏర్పాటు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. అటువంటి ముఖ్యమైన మహాసభల జయప్రదానికి జిల్లాలో ఉన్న రైతాంగం సహకరించి జయప్రదం చేయాలని ఆయన రైతు సోదరులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సత్రపల్లి సాంబశివరావు, కేవీపీఎస్ నాయకులు కొడిశాల రాములు, పిట్టల నాగమణి, దామల్ల లెనిన్ బాబు, బొల్లం రాజు , సంకినేని వెంకట్రావు, ఉప్పతల నరసింహారావు, పల్లపు నాగేశ్వరరావు, సున్నం మల్లేష్ రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యం మన చేతుల్లోనే.వాకింగ్‌తో వ్యాధులకు దూరం

**- మరిపెడ,ఎస్ఐ వీరభద్రరావు**



**నమస్తే భారత్ :-మరిపెడ**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ పట్టణంలో ఆర్కే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరిపెడ ఎస్ఐ వీరభద్రరావు, అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు నాయకత్వం వహించారు..కార్గిల్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడి నుంచి తిరిగి కార్గిల్ సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ఆరోగ్యంపై అవగాహన కల్పించే నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.ఈ సందర్భంగా ఎస్ఐ వీరభద్రరావు మాట్లాడుతూ, "ప్రతి వ్యక్తి తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అత్యంత అవసరం. రోజూ కనీసం కొంత సమయం వాకింగ్, వ్యాయామానికి కేటాయిస్తే గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ వంటి సమస్యలను చాలా వరకు నివారించవచ్చు. ఆరోగ్యం బాగుంటేనే జీవితం ఆనందంగా ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం తమ బాధ్యతగా భావించాలి" అని స్పష్టంగా పేర్కొన్నారు.ర్యాలీలో మరిపెడ కానిస్టేబుల్ రవీందర్, చంటి, సాయికిరణ్ ,గణేష్, రవితేజ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రవికుమార్, మక్సుద్, టీచర్ నాగేష్, మసబత్తని సతీష్, జర్నలిస్ట్ విష్ణు(మాస్ మల్లన్న), సుధాకర్ రెడ్డి, బోడ శీను జర్నలిస్ట్, మూడ్ శ్రీకుమార్ జర్నలిస్ట్,రవ్వల వెంకన్న, బ్యాంకు లక్ష్మణ్, లింగయ్య, వేణు, రవీందర్ నాయక్, ఉపేంద్ర చారి,సన్రైజర్స్ క్రికెట్ టీం.సభ్యులు.మధు.అన్వేష్.డీజే.వెంకన్న.దస్రు.నరేష్ , వాకర్స్ సభ్యులు,యువకులు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు.. అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతను సమీక్షించారు. డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, నిల్వ ఉంచిన బెల్లం నాణ్యతపై సందేహం వ్యక్తం చేస్తూ సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతపండు, కూరగాయల నాణ్యతను కూడా పరిశీలించి ఎల్లప్పుడూ తాజా, నాణ్యమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ముందుగా పూర్తిగా పరిశీలించిన తర్వాతే అందించాలని, ఇందుకు 8,9,10 వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో 6 వ, 7వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, చికెన్ ఎన్ని సార్లు పెడుతున్నారు, ఆహార నాణ్యత, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. గ్యాస్ సరఫరా, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో మెనూ పాటించని పరిస్థితులు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కొరత ఉంటే వెంటనే ఇండెంట్ చేయాలని సూచించారు.ఆరోగ్యశ్రీ సేవల విభాగాన్ని పరిశీలించి అర్హులైన ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే విభాగాలను పరిశీలించిన సందర్భంగా సేవల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ టెక్నీషియన్‌ల కొరత ఉన్నట్లు తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే పేదవారికి ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం కోసమే ప్రభుత్వం ఈ భోజనాన్ని అందిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి రోగికి నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అన్నారు. వైద్యశాఖ అధికారులు రోగులకు అందించే ఆహారం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సంబంధిత పాల్గొన్నారు.





# ఆదివాసిగూడలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు

**- కోట్ల రూపాయల అప్పు చూపిస్తూ ఆదివాసి రైతుల రక్తం తాగుతున్న వైనంపై శ్రమ దోపిడీపై తుడుం దెబ్బ క్షేత్ర పర్యటన వివరాలు సేకరణ**

**- 1960 వడ్డీ వ్యాపారం చట్టం ప్రకారం వడ్డీ వ్యాపారాలను వదిలిపెట్టేది లేదు**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**






తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మై పతిఅరుణ్ కుమార్‌జాతీయ అధ్యక్షుడు సుధాకర్ ములుగు జిల్లా తాడ్వాయి మండలముకులింగాల గ్రామం మరియు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం దుబ్బగూడం గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం పర్యటించింది ఇక్కడ వడ్డీ వ్యాపారస్తులు గత 30 ఏళ్లుగా ఆదివాసి రైతులను పంట రుణాలు పేరిట లక్షల రూపాయల చక్రవడ్డీలు చేసి ఒక్కొక్క కుటుంబానికి 30 నుంచి 40 లక్షల రూపాయల అప్పు చూపిస్తూ భూములను ఆక్రమిస్తూ గోస పంచుకుంటున్నారని దానిని నిరసిస్తూ ఈరోజు 1960 వ్యాపారాల చట్టం ప్రకారం ఇది రాజ్యాంగం విరుద్ధని దీనికి బాధ్యులైన వడ్డీ వ్యాపారులు జనగాం రామారావు, సురేష్, రవీన్, పాపారావు సల్లూరి నర్సయ్య చెన్నూరు నర్సయ్య ముదురు కోళ్ల తిరుపతి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని 1/70 కీ వ్యతిరేకంగా అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగిస్తూ వారి యొక్క అనుమతులు లేని వ్యాపారాలను కూడ నిలిపివేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.
తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం రైతులతో రెండు గంటలపాటు చర్చించినా అంశాలలో అనేక దారుణమైన విషయాలు బయటకు వచ్చాయి ఇక్కడున్న వడ్డీ వ్యాపారులు 366 రూపాయలు ఉన్న యురియా కట్టాను బారువడ్డీ చక్ర వడ్డి పేరీట 2500 లు 1000 ఉన్న కలుపు మందు డబ్బ 2500, 1400 ఉన్న పొటాషియం 2100 ఇలా బారు చక్ర వడ్డీలు కలుపుతున్నారు ఈరకంగా 10 ఎకరాలు ఉన్న రైతులు ఒక ఎకరానికి 6 నుండి ఏడు లక్షలు పెట్టుబడి అవగా అవి అమ్మగా వచ్చిన పైసలు పోను ఇంకా 5 లక్షలు అప్పు గానే చూపిస్తు ఇలా 15 ఏళ్లుగా ఒక్కొక్కరి చక్రవడ్డి నేడు 30 నుండి 40 లక్షలు గా చేశారు అన్నారు ఇక్కడ 90 శాతం కుటుంబాలు వడి వ్యాపారాల తో లక్షల అప్పుల్లో కురుకున్నారని అన్నారు ఒక తల్లి నాకు ముగ్గురు బిడ్డలు అప్పు ఉండగా తండ్రి చనిపోయాడు నా పిల్లల భవిష్యత్ ఎలా నాకు 40 లక్షల అప్పు మిగిలింది అని ఆవేదన వ్యక్తం చేసింది ఇలా ఒక్కొక్కరిది ఒక్కొక కథ
పైసలు కట్టలేని వారి భూములను కుడా అక్రమణ చేసినరు అని తెలిపారు
చట్ట వ్యతరేకంగా వడ్డీ వ్యాపరాలు చేస్తున్న వారిపై ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి ఈ గ్రామాలలో విచారణ జరిపి ఆదివాసీలను వడ్డీ వ్యాపారం పేరిట మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రైతులను కాపడాలని కోరారు
ఆదివాసీ హక్కల పోరాట సమితి తుడుందెబ్బ

# మేడారం సమ్మక్క పూజారి సిద్దబోయిన రానా రమేష్ కుటుంబానికి అండగా ఉన్న మంత్రీ వర్యులు సీతక్క

**- మంత్రి సీతక్కపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్న మేడారం మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్**

**- మేడారం సమ్మక్కసారలమ్మ వనదేవతల గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు యువన్ పరామర్శించిన మంత్రి సీతక్క తన సొంత ఖర్చులతో వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చారు**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**



మేడారంలో సీసీ రోడ్స్ మరియు అక్కడ జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులు కనిపించలేదా అని ప్రశ్నిస్తున్నాం
బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తప్పుడు సమాచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు
బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించబోమని అన్నారు
కేటిఆర్ మేడారం వస్తున్నారని 10 వేల మందికి భోజనాలు ఏర్పాట్లు చేస్తానని 2 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేసి డబ్బులు మిగిలించుకున్న గత చరిత్ర మీది బిఆర్ ఎస్ పార్టీ పదేండ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృధి చేశారోప్రజలకు వివరించాలిసోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్న పింకీ మీడియామేడారంలో ఇంకా వర్క్ జరుగుతున్నవి పిల్లవాడు ప్రమాదవశాత్తు స్టోన్స్‌కు తగిలిందుమేడారం జాతర మొదలైనప్పటి నుంచి ఆదివాసీల ఆరాధ్య దైవం వనదేవతల కీర్తి ప్రతిష్టతలను దెబ్బతీయడం కోసం మీరు విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజలు తిరస్కరించారుమేడారంలో అభివృద్ధి పనులు జరిగినప్పటి నుంచి నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్షణ్ బాబు మీ వైఖరి మార్చుకోవాలన్నారునిజాయితీ గల అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తే సహించబోమని అన్నారుస్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు గుడి ప్రాంగణంలో మిగిలిన పనులను పూర్తి చేస్తున్నారు అది తెలియక అసత్య ప్రచారాలు చేయడం సిగ్గు చేటుములుగు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం నిత్యం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు
ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడుతున్న వ్యక్తి మంత్రి సీతక్క పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబానికి మంత్రి సీతక్క అన్ని విధాలుగా అండగా ఉంటామని పూర్తి బాధ్యతగా హామీ ఇచ్చారు సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన రానా రమేష్ స్వయంగా మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా మంత్రి సీతక్క ఉన్నారని దీనిని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేయొద్దని అన్నారుఇకనైనా మంత్రి సీతక్కపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించిన మేడారం మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ మేడారం

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు'

**ప్రిన్సిపల్ గండి ఉపేందర్ రావు**




**నమస్తే భారత్ :-మహబూబాబాద్**
మహబూబాబాద్ 'వృత్తి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు'ఒకేషనల్ వృత్తి విద్యతో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపల్ గండి ఉపేందర్ రావు పేర్కొన్నారు. కంబాలపల్లి పిహెచ్సి లో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు ఇంటర్న్ షిప్ తరగతులను మంగళవారం ఆయన సందర్శించారు. ముఖ్యంగా హెల్త్ కేర్ కోర్సులకు మార్కెట్ లో డిమాండ్ ఉందని తెలిపారు. ఇంటర్న్షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా స్థిర పడొచ్చని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకేషనల్ టీచర్ నళిని కుమారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ బాట పట్టిన ఉపాధ్యాయులు

తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు.పదవ తరగతి వార్షిక పరీక్షల పేపర్లు వాల్యూవేషన్ క్యాంపు ( స్పాట్) లలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముఖ్యంగా తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిటిజెఏసి ) యుఎస్ పిస్,జాక్టో సంయుక్త ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.2024-25 విద్యా సంవత్సరం లో నిర్వహించిన స్పాట్ డబ్బులను ఇంతవరకు ఇవ్వలేదని 2025-2026 రెండో దఫా స్పాట్ వాల్యూ వేషన్ డబ్బులు చివరిరోజు ఇచ్చివేయాలని డిమాండ్ చేస్తున్నారు.పాత రేట్లు కాకుండా దిన దినం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా స్పాట్ వాల్యూ వేషన్ డబ్బులను 50 శాతం పెంచాలని కోరుతున్నారు.గతంలో నిర్వహించిన జనాభా లెక్కల విధులు నిర్వహించిన వారికి ఇంతవరకు డబ్బులు రాలేవని వెంటనే చెల్లించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం లోని అన్ని స్పాట్ వాల్యూ వేషన్ క్యాంపు లలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఒంటి గంట ముప్పై నిముషాల వరకు అర్ధగంట శాంతి యుత మార్గంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభించేదెప్పుడు?తెలంగాణ రాష్ట్రం లోని ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని,317 జీ.వో బాధితులకు స్వంత జిల్లాలకు పంపాలని స్థానికులు స్థానికేతరులుగా మారాల్సి వచ్చిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భాషోపాధ్యాయులకు ఆర్డినెన్సు రద్దు చేసి ఉద్యోగం లో చేరినప్పటి నుండి స్కూల్ అసిస్టెంట్ గా పరిగణించాలని, భాషోపాధ్యాయులు ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహించి ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకొని వెట్టిచాకిరికి, శ్రమదోపిడికి గురైయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రాథమిక పాఠశాల లలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు మూడు దశాబ్దాలు గడిచినా పదోన్నతులు లేవని ఎస్జీటీ ఉపాధ్యాయులు అనేక మంది ఉన్నతోన్నత చదువులు చదివిన ప్రయోజనం లేకుండా పోతుందని తెలిపారు.నగదు రహిత హెల్త్ కార్డుల కోసం డబ్బు లు కట్టడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఒప్పుకున్న పెండింగ్లో పెట్టడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదంటున్నారు.నగదు రహిత హెల్త్ కార్డుల విషయం మూడు అడుగుల ముందుకు ఆరు అడుగుల వెనుక కు పోతుందని తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఐదు డి.ఏ లను ఇవ్వాలని పి.ఆర్సీ గడువు ముగిసినప్పటికి దాని ప్రస్తావన తేవడం లేదని రెండవ పిఆర్సీ వెంటనే ప్రకటించాలని కోరుతున్నారు.డైట్ కళాశాలల్లో,బి.ఎడ్ కళాశాలల్లో,ఐసిఎస్ఈ, ఎస్సీ ఈఆర్టీఈ (తెలంగాణ రాష్ట్ర విద్యా, పరిశోధన శిక్షణ సంస్థ లో ఖాళీగా ఉన్న సీనియర్ లెక్చరర్ పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందించాలని కోరుతున్నారు.టెట్ ను సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన, అన్ని ఉపాధ్యాయ సంఘాలు టెట్ ను సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కోరినా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు.టెట్ ఉంటుందా...? ఉండదా.....? అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.ఉద్యమాలే శరణ్యం లేకుంటే అరణ్యం అంటూ ఉపాధ్యాయులు సంఘాల కతీతంగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు ఉద్యమాల బాట పట్టారు.



డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్.టి.ఎఫ్) హైదరాబాద్ జిల్లా సైదాబాద్, హైదరాబాద్9290826988

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన డంప్ యార్డ్ జేఏసీ నాయకులు

**డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేయాలని కోరిన నాయకులు**

హుజురాబాద్

వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని,ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్,సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గం అన్నారు.మంగళవారం రోజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని మంత్రికి వివరించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జేఏసీ నాయకులు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి నాయకులు పాల్గొన్నారు.



# 4 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఎంపీ కావ్య,మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్ పర్తి**


గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో తెగిపోవడంతో గోపాలపురం పరిధిలోని పలు కాలనీలు తీవ్ర ముంపుకు గురైన విషయం తెలిసిందే. చెరువు గట్టు తెగిపోవడంతో భారీగా వచ్చిన వరద నీరు కాలనీల్లోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసింది. శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో గోపాలపురం చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఇందుకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులతో వరంగల్ ఎంపీ కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి,వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గోపాలపురం ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తులో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వరదలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు భద్రత కల్పించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు తాగునీటి సమస్య కోసం 512 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని త్వరలో వాటి పనులు కూడా ప్రారంభం కాబోతున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు, కార్పొరేటర్ సునీల్ కుమార్, చింత రమేశ్ , పూర్ణచందర్, శనిగరపు అనిత, రవి నాయక్, ఇమ్మడి సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**హనుమ కొండ**

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు.మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు, ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు.మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల బంగారు భవిష్యత్తు కోసం.. ఆరోగ్య రక్షణ కవచం

**-ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం:సులానగర్ పీ హెచ్ సి లో బాలికలకు ఉచిత హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ**

**-ఖరీదైన వ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది:సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 7

మహిళా లోకాన్ని పట్టిపీడిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు.మంగళవారం'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం'పురస్కరించుకుని,సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్ పి వి)వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన'నా ఆరోగ్యం - నా హక్కు'అనే నినాదానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య రక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు."రోగం వచ్చాక చికిత్స కంటే,రాకుండా జాగ్రత్త పడటమే ఉత్తమ మార్గం.క్యాన్సర్ సోకిన వారు పడే శారీరక వేదన,ఆ కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక భారం వర్ణనాతీతం.కీమోథెరపీ,రేడియేషన్ వంటి బాధాకరమైన చికిత్సల కంటే,చిన్న వయసులో వేసుకునే ఈ వ్యాక్సిన్ బాలికలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది"అని ఆయన వివరించారు.బహిరంగ మార్కెట్లో ఎంతో ఖరీదైన ఈ హెచ్ పి వి వ్యాక్సిన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని,మండలంలోని అర్హులైన బాలికలందరికీ తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ వేయించాలని ఎమ్మెల్యే కోరారు.ఆరోగ్య విషయంలో ఏమాత్రం తేడా అనిపించినా వెనుకాడకుండా వెంటనే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,కోరం సురేందర్,స్థానిక సర్పంచ్ పూల్ బంతి,నాయకులు చేతుల నాగేశ్వరరావు,వైద్యులు కందుల దినేష్,కంచర్ల వెంకటేష్ పాల్గొన్నారు.వీరితో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్లు గుజ్జ విజయ,కౌసల్య సింగ్,నాగుబండి వెంకటేశ్వర్లు,ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభకు గౌరవం..ఆశయాలకు అండ:నాగారం గుత్తి కోయ యువతులకు ఘన సన్మానం

**-చెడు మార్గాలను వీడి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:ఇల్లందు డీఎస్పీ**

నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 7




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువవుతోంది.ఇందులో భాగంగా మంగళవారం చింతోని చెల్లక గ్రామ పంచాయతీలో ఇల్లందు డీఎస్పీ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించారు.నాగారం గుత్తి కోయ గ్రామానికి చెందిన మాధవి సునీత,కుంజం లక్ష్మిల ప్రతిభను గుర్తించి,వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.."యువత సమాజానికి వెన్నెముక.విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి"అని పిలుపునిచ్చారు.గ్రామంలో ఉద్యోగాలు సాధించిన వారిని,ఉన్నత స్థితిలో ఉన్నవారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.ప్రస్తుత సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిపై పోరాడాలని,సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అవగాహన కల్పించారు.ఈ సేవా కార్యక్రమంలో చింతోని చెల్లక గ్రామ సర్పంచ్,కార్యదర్శి (సెక్రటరీ),మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ పాల్గొన్నారు.వీరితో పాటు బోడ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షులుగా మట్టపల్లి విజయ్ కుమారాచార్యులు

**- తెలుగు రాష్ట్రాల అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు**

నమస్తే భారత్ :-తొర్రూరు



అఖిల భారత హిందూ మహాసభ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులుగా అర్చకులు మట్టపల్లి విజయ్ కుమారాచార్యులు నియమితులయ్యారు. ఈ మేరకు మహాసభ జాతీయ అధ్యక్షుడు రాజ్యశ్రీ చౌదరి ఆదేశానుసారం జాతీయ కమిటీ సభ్యుడు ముఖేష్ శర్మ నియామక పత్రాన్ని అందించారు. మహబూబాబాద్ లోని జగన్నాథ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయ్ కుమారాచార్యులు అర్చకులుగా. సేవలు. అందిస్తున్నారు. ఆయన గత కొంతకాలంగా.హిందూ ధర్మం, దేవాలయాల పరిరక్షణ, గో సంరక్షణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భావజాల వ్యాప్తికి పాటుపడుతున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమారాచార్యులు మాట్లాడుతూ.హిందూ అంటే మతం కాదని, అది జీవన విధానమని తెలిపారు. హిందూ సమాజం విశ్వ మానవాళితో పాటు భూమిపై జీవులన్నీ సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తోందని పేర్కొన్నారు. భారతావని సమగ్రత, వికాసం కోసం హిందూ మహాసభ కృషిచేస్తోందని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో హిందుత్వ పరిరక్షణ కు కృషి చేస్తానని.తెలిపారు.నియామకానికి సహకరించిన హిందూ మహాసభ జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరిపెడకు మన్నన తెచ్చిన అనిల్ రెడ్డి -- రాష్ట్ర అవార్డు అందుకున్న డ్రగ్స్ ఇన్స్పెక్టర్










**నమస్తే భారత్ :-మరిపెడ**
ప్రజారోగ్య రంగంలో విశిష్ట సేవలందించి మరిపెడకు మన్నన తెచ్చిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గంట్ల అనిల్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో గౌరవాన్ని అందుకున్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే "ఉత్తమ సేవ పురస్కారం"ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా స్వీకరించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనిల్ రెడ్డి. ఔషధ నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యత ప్రమాణాల అమలులో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఫార్మసీ తనిఖీలు, నకిలీ మందుల నియంత్రణ, ప్రజల్లో సరైన ఔషధ వినియోగంపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితుల్లో మరిపెడ ప్రాంతంలో వ్యాప్తి నియంత్రణకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమైనవి. లక్షలాది రూపాయల విలువైన ఔషధాలు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచారు. ఆ క్లిష్ట సమయంలో ఆయన చూపిన సేవా భావం స్థానికుల మన్ననలు పొందింది. అనిల్ రెడ్డి కి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం మరిపెడ ప్రాంతానికి గర్వకారణమని స్థానిక ప్రజాప్రతినిధులు, సహచరులు, స్నేహితులు పేర్కొన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇంకా కృషి చేస్తానని అనిల్ రెడ్డి తెలిపారు.

# బిర్యానీ ఆర్డర్ చేస్తే... ఎలుకలు, బొద్దింకలు..

**హైదరాబాద్ :** బిర్యానీ అనగానే నోరూరే భాగ్యనగర వాసులకు ఈ వార్త వెన్నులో వణుకు పుట్టి స్తుంది. మనం ఇష్టంగా తినే ముద్ద వెనుక ఎం తటి 'కుళ్ళిన' నిజాలు దాగి ఉన్నాయో తెలిస్తే.. ఇకపై హోటల్ మెట్లు ఎక్కాలన్నా భయ ుపడా ల్సిందే. బంజారాహిల్స్ నడిబొడ్డున వెలుగు చూసిన ఈ షాకింగ్ ఉదంతం, ఫుడ్ లవర్స్ ఆరోగ్యాన్ని హోటల్ యజమానులు ఎలా తాక ట్టు పెడుతున్నారో కళ్లకు కట్టింది. ఆకలి వేస్తో ంది.. అసలే ఆదివారం.. వెజ్ ఏం తిద్దాంలే అని.. నోరూరించే బిర్యానీ ఆర్డర్ ఇస్తే, ఇంటికి వచ్చిన బిర్యానీ ప్యాకెట్ విప్పగానే వాంతి వచ్చినంత పనైంది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లోని వెంకటరమణ కాలనీకి చెందిన కొండారెడ్డి అనే వ్యక్తి జొమాటోలో చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశారు. అయితే, వేడివేడి ఆవిర్లతో రావాల్సిన ఆ బిర్యానీ నుంచి భరించలేనంత దుర్వాసన రావడంతో ఆయన అప్రమత్తమయ్యారు. తీరా పరిశీలిస్తే అది కుళ్లిపోయినట్లు తేలింది. వెంటనే ఆయన బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు 'నరకం' బయటపడింది. కొండారెడ్డి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు 'లక్కీ బిర్యానీ షవర్మ' రెస్టారెంట్‌పై మెరుపు దాడి చేశారు. అక్కడ ఫ్రిడ్జ్ తెరిచిన పోలీసులకు ఫ్యూజులు ఎగిపోయే దృశ్యాలు కనిపించాయి. ఫ్రిడ్జ్‌లో వండిన బిర్యానీ ప్యాకెట్ల మధ్య ఎలుకలు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. కిచెన్ మొత్తం బొద్దింకలు, అపరిశుభ్రత, దుర్గంధంతో నిండిపోయి ఉంది. అసలు అది హోటలా లేక





ఏదైనా మురికివాడలోని గోడౌనా అనే అనుమానం కలిగేలా ఆ ప్రాంగణం ఉందంటే అతిశయోక్తి కాదు. మూడు రోజుల నాటి 'మురిగిపోయిన' మాస్టర్ ప్లాన్! పోలీసుల విచారణలో యజమాని ఇర్ఫాన్ ఆడుతున్న ప్రమాదకరమైన గేమ్ బయటప ిడింది. జీడిమెట్లలో మూడు రోజుల క్రితమే భారీ మొత్తంలో బిర్యానీని తరలిస్తున్నాడు.

## రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా.. హరీశ్‌రావు హౌస్ అరెస్టుపై సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని పేర్కొ న్నారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుందని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా



ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శిం చారు. దొంగలు దొంగలు ఊళ్లు పం ఓచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూ ములను దోచుకు ంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ అంటే కాంగ్రెస్ సర్కార్‌కు వెన్నులో వణుకు పుడుతోంది: ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్ :** ఇండస్ట్రియల్ బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన




కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండి పడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# లక్షలు ఖర్చయ్యే క్యాన్సర్ రేడియేషన్ థెరపీ ఇప్పుడు నిమ్స్ లో ఉచితం..

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి పని చేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు కొత్త ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మాణం చేస్తుంది. మరోవైపు వైద్య సిబ్బంది నియామకాలకు కూడా పెద్ద పీట వేస్తోంది. అంతేకాదు పెద్ద ఆసుపత్రుల్లో అధునాతన వైద్య సేవల్ని పేదలకు అందిస్తోంది. నిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక రేడియేషన్ థెరపీ సేవలుఈ క్రమంలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక రేడియేషన్ థెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లకే పరిమితమైన రూ.30 కోట్ల విలువైన 'ట్రూబీమ్ లీనియర్ యాక్సిలరేటర్' యంత్రాన్ని నిమ్స్ లో అందుబాటులోకి తెచ్చింది. దీని ధర సుమారు రూ.30 కోట్ల వరకు ఉంటుందని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తెలిపారు. నిమ్స్ లో క్యాన్సర్ రోగుల పాలిట వరం.. ట్రూబీమ్ యంత్రంసాధారణ రేడియేషన్ చికిత్సల్లో క్యాన్సర్ కణాలతో పాటు ఆరోగ్యకరమైన కణాలు కూడా




దెబ్బతిని సమస్యలు తలెత్తుతుంటాయి. ఫలితంగా పేషెంట్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టే ట్రూబీమ్ యంత్రం, హై-రెజల్యూషన్ ఇమేజింగ్‌తో ట్యూమర్ కదలికలను ట్రాక్ చేస్తుంది. క్యాన్సర్ కణాలకు మాత్రమే రేడియేషన్ అందిస్తూ, ఆరోగ్యకరమైన కణజాలానికి హాని కలగకుండా, లోతైన ట్యూమర్లను సైతం ఇది నాశనం చేస్తుంది.
సర్జరీ లేకుండా క్యాన్సర్ తగ్గించేలా పని చేసే యంత్రంఈ టెక్నాలజీతో వీర్యగ్రంథి, క్లోమ గ్రంథి, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులు, వెన్నెముక వంటి సున్నిత భాగాలలోని క్యాన్సర్లకు సర్జరీ చికిత్స చేయవచ్చు.

## మీ కాళ్లు మొక్కుతాం పర్మిషన్ ఇవ్వండి.. పరిగి పోలీసులను వేడుకున్న మహిళా రైతులు



**వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇండస్ట్రియల్ పార్క్ కోసం తమ భూములను గుంజుకోవద్దని కాళ్లాపూర్ రైతులు చేస్తున్న ధర్నాకు పర్మిషన్ నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది.
ఇండస్ట్రియల్ పార్క్ కోసం తమ భూములను గుంజుకోవద్దని చేస్తున్న రిలే దీక్షలకు అనుమతి ఇవ్వాలని వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాళ్లాపూర్, రాపోల్ గ్రామ రైతులు పరిగి పోలీస్ స్టేషన్‌ను మెట్లు ఎక్కారు. కానీ ఈ దీక్షలకు బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు వస్తుండటంతో అనుమతి నిరాకరించారు. దీంతో పోలీస్ స్టేషన్ బయటే పలువురు రైతులు బైఠాయించారు. ఈ క్రమంలో మీ కాళ్లు మొక్కుతాం.. పర్మిషన్ ఇవ్వండి అంటూ పోలీసుల కాళ్ల మీద పడి మహిళా రైతులు వేడుకున్నారు. అయినప్పటికీ పోలీసులు అనుమతిని నిరాకరిండంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పర్మిషన్ ఎందుకు ఇవ్వరంటూ పోలీసులను రైతులు నిలదీశారు. పోలీస్ స్టేషన్ ముందే బైఠాయించి ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు రైతులను లోపలే ఉంచి పోలీస్ స్టేషన్ గేట్లను మూసివేశారు. దీంతో స్టేషన్ బయట ఉన్న రైతులు గేటు ఎక్కి మరీ ఆందోళన చేపట్టారు.

## హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో సోమశిల, శ్రీశైలం చుట్టేద్దామా తక్కువ ధరకే..



**హైదరాబాద్ :** నేటి బిజీ లైఫ్ లో.. వీకెండ్ లేదా హాలీడేస్ వచ్చాయంటే చాలు చాలా మంది ఫ్యామిలీతో సరదాగా గడిపేందుకు ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ కు దగ్గరగా ఉండే టూరిస్టు ప్రాంతాల కోసం వెతుకుతుంటారు. అయితే భాగ్యనగరానికి అతి దగ్గరలోనే ఉండే టూరిస్టు ప్రదేశాల్లో తెలంగాణ మినీ మాల్దీవులుగా పేరుగాంచిన సోమశిల నగరం ఒకటి. సోమశిల నగరానికి వందల ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. ఈ ప్రాంతానికి వెళ్లేందుకు పర్యాటకులు క్యూ కడుతుంటారు. మరి మీరు కూడా సోమశిల వెళ్లి ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా అయితే మీకో గుడ్? న్యూస్?..తెలంగాణ టూరిజం శాఖ, ఈజీ మై భాగస్వామ్యంతో హైదరాబాద్ కు చెందిన ఆరాధ్య ట్రావెల్స్ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది. ఈ మేరకు సోమశిల, శ్రీశైలం వెళ్లేందుకు పర్యటకుల కోసం ప్రత్యేకంగా ఎయిర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. తొలిసారిగా హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణంగా హైదరాబాద్ నుంచి సోమశిల, శ్రీశైలం వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. అయితే టూరిస్టుల సౌకర్యార్థం తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలను సందర్శించేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించింది. సోమశిలలోని పురాతన లలితా సోమేశ్వరుడి ఆలయంతో పాటు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగ క్షేత్రాన్ని సందర్శి ంచుక ునేందుకు వీలుగా ఈ టూర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్యాకేజీలో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక వీఐపీ దర్శనం కల్పించనున్నారు. ప్రస్తుతం కంపెనీ సింగిల్ డే, రెండు రోజుల ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొ చ్చింది. సింగిల్ డే టూర్ ప్యాకేజీలో భాగంగా పర్యటకులు ఉదయం 5 గంటల 30 నిమిషాల వరకు హెలిప్యాడ్ కు చేరుకోవాల్సి ఉంటుంది. ఉదయం 7 గంటల వరకు హెలికాప్టర్ లో సోమశిలకు చేరుకుంటారు. అక్కడి ఆలయాన్ని దర్శించుకుంటారు. ఆ తర్వాత కృష్ణా నది అందాలను వీక్షిస్తారు. మళ్లీ 8 గంటల 30 బయల్దేరుతారు.

# మూడు రోజులు వర్షాలు.. వరుణ సందేశం ఇచ్చిన వాతావరణ శాఖ

**హైదరాబాద్ :** తెలంగాణా రాష్ట్రంలో ఒక పక్క ఎండలు దంచి కొడుతున్న వేళ వర్షాలకు సంబంధించి వాతా వరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. తెలం గాణలో ఇటీవల వాతావరణం ఎవరికీ అర్థం కాకుండా మారింది. ఎండలు, వర్షాలతో కూ డిన వాతావరణం ప్రస్తుతం కనిపిస్తుంది. ఇది ఎండల ధాటికి ఇబ్బంది పడుతున్న వారికి ఈ వర్షాలు ఉపశమనం కాగా, రైతులు వర్షాల దెబ్బకు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క ఉక్క పోతతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇంకోవైపు వర్షాలు కూడా గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ శాఖ తాజాగా ఒక కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిన ప్రకారం, తెలంగాణలో నేడు మంగళవారం నుంచి ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని పలుచోట్ల ఈ మూడు రోజులు ఆయా జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ జిల్లాలలో వర్షాలు.. జాగ్రత్తములుగు, భూపాలపల్లి, ఖమ్మం, భద్రాద్రి, నల్గొండ, వరంగల్, మహబూబాబాద్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల్లో మంగళవారం మోస్తరు వర్షాలు కురుస్తాయని కూడా అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ జల్లులతో



పాటు ఈదురు గాలులు, వడగళ్లు కూడా పడతాయని అధికారులు తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడేప్పుడు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. రైతులు, ప్రయాణీకులు సైతం ప్రస్తుత వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. మూడు రోజుల పాటు వర్షాలు ముగిశాక తెలంగాణలో వాతావరణం పూర్తిగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రాష్ట్రంలో ఎండలు ముదురుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఉష్ణోగ్రతలకు మించి 2 నుండి 3 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం..

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలగజేస్తున్నాయి. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న సిద్ధి వినాయక క్లాత్ షోరూమ్‌లో మంగళవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో షోరూమ్ అంతటా వేగంగా వ్యాపించాయి. దుకాణంలో నిల్వ ఉంచిన భారీ మొత్తంలో బట్టలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.
ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మంటలు



ఎగిసిపడటంతో సమీప ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పలు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గంటల పాటు శ్రమించి అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నియంత్రించారు. ఈ ఘటనలో కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. అయితే అగ్నిప్రమాదం సమయంలో షోరూమ్‌లో ఉద్యోగులు లేదా కస్టమర్లు లేనందున పెద్ద ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక కొన్ని నెలల ముందే జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు వరుసగా ఉన్న బొమ్మల దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. అంర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో బొమ్మల దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో మొత్తం 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.

# బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం, ద్రోణి ఏపీలోని ఈ జిల్లాల్లో వర్షాలు

**ఉత్తరాంధ్ర :** వేసవిలో ఏపీని చిరుజల్లులు, అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు పలకరిస్తోన్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభా వంతో రాష్ట్రవ్యాప్తంగా చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు పడుతున్నాయి. ఉత్తరాంధ్ర మొద లు కుని రాయలసీమ వరకూ పలు చోట్ల ఆశి ంచిన స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎండ వేడి నుంచి కొంత ఉపశమనాన్ని కలిగిం చిన ప్పటికీ– రైతులకు అపార నష్టాన్ని మిగి ల్చాయి. వర్షాలు క్రమంగా తగ్గి, ఎండ తీవ్రత రెట్టింపు



అవుతుందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఇదే పరిస్థితి మరో మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, ఉత్తర కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ప్రత్యేకించి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి– మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. వీటితో పాటు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడొచ్చు. రాయలసీమపైనా దీని ప్రభావం పడుతుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా లక్ష్మీపురంలో 57.5, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో 52.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవంక రాష్ట్రంలో మెజారిటీ మార్పు ఉండట్లేదు.

## షార్ట్ ఫిలిం షూట్ చేస్తుండగా నదిలో నీట మునిగి ముగ్గురు యువకులు మృతి



**అమరావతి :** ఏపీలోని కడప జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. షార్ట్ ఫిలిం షూట్ చేస్తుండగా ముగ్గురు యువకులు నీట మునిగి చనిపోయారు. కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన 8 మంది యువకులు ఇన్‌స్టా ద్వారా పరిచయమై షార్ట్ ఫిలిమ్స్‌పై ఆసక్తితో సాయం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సంద్భంగా కడప జిల్లాలోని వల్లూరు మండలం పుష్పగిరి గ్రామ పరిధిలో ఉన్న పెన్నా నది వద్ద షార్ట్ ఫిలిం చిత్రీకరిస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి లభ్యమయ్యాయి.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసనలు చేపడతాం

**: బొత్స సత్యనారాయణ**



**విశాఖపట్నం ఏప్రిల్ 7 :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. రేపు(బుధవారం) ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకు రమ్మ ని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి వ్యతిరేకమని చెప్పు కొచ్చారు.

# హత్యలు, అబద్దాలు వైసీపీ నేతల డీఎన్ఏగా మారింది: మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, ఏప్రిల్ 07:** 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్‌లోని ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. కార్యాలయం లోపలికి ప్రవేశించేందుకు వైసీపీ శ్రేణులు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. వైసీపీ వికృత చర్యలపై రాష్ట్ర మంత్రులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏబీఎన్–ఆంధ్రజ్యోతి సంస్థలపై వైసీపీ నేతలు దాడులకు దిగడంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ మూకల దాడులు దారుణమన్నారు. దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అబద్దాలు వైసీపీ నేతల డీఎన్ఏగా మారిందంటూ మంత్రి సత్యప్రసాద్ మండిపడ్డారు. ప్రశ్నించే మీడియా గొంతు నొక్కేందుకే వైసీపీ దాడులకు పాల్పడుతోందని తెలిపారు. అధికారంలో ఉండగా చేసిన అరాచకానికి వ్యక్తం చేశారు.



# ఫ్యాక్షన్ బెదిరింపులకు భయపడే వ్యక్తి రాధాకృష్ణ కాదు: మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 07:** 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.



మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్–ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉంది అన్న సంగతి మర్చిపోవద్దు జగన్. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు' అని లోకేశ్ అన్నారు. 'మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ భయపడే రకం కాదు. మీ నాన్నగారు ఆంధ్రజ్యోతి కార్యాలయం పైకి బుల్డోజర్లు పంపించినా ఏబీఎన్ ఆర్కే వెనక్కి తగ్గలేదు. మీ నాన్నగారు పంపిన బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి.


## వారి చొరవతోనే అమరావతి అజరామరం: రాజధాని రైతులు

**అమరావతి, ఏప్రిల్ 7:** రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి ఛైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని




రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణ పతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినా దాలు చేశారు. అమ రావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పులారావు, లిడ్ క్యాప్ ఛైర్మన్ పాల్గొన్నారు.

## అన్నవరం, చిన్న తిరుపతి దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, సభ్యుల నియామకం



**అమరావతి, ఏప్రిల్ 07:** రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్‌గా ఎన్.వి. సుధాకర్ రావుతోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. అలాగే కాకి నాడ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఛైర్మన్‌గా ఇనుకంటె వెంకట రోహిత్‌తోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు దేవాలయాల్లోని పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, ఒక బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి, విజయవాడ దుర్గ గుడి, శ్రీశైలం దేవాలయాల ఛైర్మన్లు, పాలక మండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా నామినేటెడ్ పోస్టులను దశల వారీగా భర్తీ చేసిన విషయం విదితమే. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, దేవాలయాల పాలక మండలిలో ఈ మూడు పార్టీలకు చెందిన నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.

# తిరుమల క్యూ కాంప్లెక్స్, కంపార్ట్‌మెంట్లలో ఇకపై

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 83,271 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,018 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.78 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 20 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుండి 14 గంటల సమయం పట్టిం భక్తులకు మరింత మెరుగైన దర్శనాన్ని కల్పించడానికి టీటీడీ మరో అత్యాధునిక వ్యవస్థను ప్రవేశపెట్టబోతోంది. దీనికి సంబంధించిన పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. శ్రీవారి దర్శనం కోసం తిరుమల వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని అందించాలనే ఉద్దేశంతో టీటీడీ ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. క్యూలైన్లలో గంటల



తరబడి వేచి ఉండాల్సిన భక్తులకు ఉపశమనం కలిగించేందుకు వర్చువల్ రియాలిటీ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని టీటీడీ ప్రణాళికలు రచిస్తోంది. ఈ సదుపాయం మొదటి దశలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో అందుబాటులోకి రానుంది. గంటల తరబడి నిరీక్షించే భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా తమ దృష్టిని శ్రీవేంకటేశ్వర స్వామివారిపై కేంద్రీకరించడానికి ఈ వర్చువల్ రియాలిటీ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ వీఆర్ హెడ్‌సెట్‌ల ద్వారా భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, తిరుమల క్షేత్ర ప్రత్యేకతలు, ఇతర పూజా దికాలను వర్చువల్‌గా వీక్షించగలరు. దాతల సహకారంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉంది. టీటీడీ వివిధ రకాల వర్చువల్ రియాలిటీ పరికరాల పనితీరును పరిశీలి స్తోన్నారు. ఇది అందుబాటులోకి వస్తే వైకుంఠం కంపార్ట్ మెంట్స్, క్యూ కాంప్లెక్స్ లల్లో వేచి వుండే భక్తులకు స్వామివారి దివ్య స్వరూపం, అక్కడ జరిగే నిత్య కైంకర్యాలను స్వయంగా వీక్షించినట్టవుతుంది. దీంతో పాటు టీటీడీ ఆలయాల ప్రాముఖ్యత, నిర్మాణ సౌందర్యం, ఇతర ముఖ్యమైన అంశాలను భక్తులకు వివరించడానికి ఆగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీని కూడా పరిగణనలోకి తీసుకుంటోంది టీటీడీ. దీనికోసం ప్రత్యేకంగా ఒక యాప్‌ను అభివృద్ధి చేసే అవకాశాన్ని పరిశీలిస్తోంది.

# దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదు.. వైసీపీపై మంత్రి టీజీ భరత్ ధ్వజం

**అమరావతి, విశాఖపట్నం, ఢిల్లీ, ఏప్రిల్ 7 :** హైదరాబాద్‌లో ఏబీఎన్– ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడి ప్రయత్నాన్ని మంత్రి టీజీ భరత్, ఎంపీలు సానా సతీశ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని హితవు పలికా రు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలి: మంత్రి టీజీ భరత్ గుప్తాహైదరాబాద్‌లో ఏబీఎన్– ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడిని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తీవ్రంగా ఖండించారు. వార్తలు నచ్చకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలని అన్నారు. దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదని చెప్పుకొచ్చారు. వైసీపీ నాయకులు ఇకనైనా ధోరణి మార్చుకోవాలని హితవు పలికారు. నిజాన్ని నిర్భయంగా చెబుతున్నందుకే ఏబీఎన్‌పై దాడులు: ఎంపీ సానా సతీశ్‌హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేయడం దుర్మార్గమని టీడీపీ ఎంపీ సానా సతీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో సానా సతీశ్ మీడియాతో మాట్లాడారు. పత్రికా స్వేచ్ఛపై దాడి.. ఏబీఎన్ ఆఫీస్‌పై గూండాగిరీని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే దగ్గరుండి రౌడీ మూకలతో దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. నిజాన్ని నిర్భయంగా చెబుతున్నందుకే ఆంధ్రజ్యోతిని లక్ష్యంగా చేసుకొని వైసీపీ నేతలు దాడులకు తెగబడ్డారని ఆగ్రహించారు. అమరావతి కుట్రలను ఆధారాలతో ప్రశ్నిస్తే సమాధానం



చెప్పలేక భౌతిక దాడులు చేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏబీఎన్ ఎండీ వేమూరి రాధా కృష్ణకి అండగా ప్రజాస్వామ్యవాదులంతా ఉన్నారని.. ఎన్ని అణిచివేతలు ఉన్నా నిజం ఆగదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గూండాగిరీకి తావు లేదని.. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న వైసీపీ.. భౌతిక దాడులతో నిజాలను అణచివేయలేరని ఎంపీ సానా సతీశ్ హెచ్చరించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా మారాలి: ఎంపీ శ్రీభరత్‌జగన్ అండ్ కోపై తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏబీఎన్– ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈరోజు విశాఖపట్నంలో మీడియాతో ఎంపీ శ్రీభరత్ మా ట్లాడారు. 39 శాతం ఓటు బ్యాంకు ఉండి, ప్రతిపక్షమని చెప్పుకునే వైసీపీ నేతలు ఇలాగే మాట్లాడితే ప్రజలు హర్షించరని అన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా మారాలని హితవు పలికారు. మొన్న ఏపీలో ఆపహాస్యం అయ్యారని, ఇప్పుడు దేశ వ్యాప్తంగా జగన్ అండ్ కో అపహాస్యం శ్రీభరత్ ఎద్దేవా చేశారు.

## మాచర్లలో మహిళపై అత్యాచారం కేసులో కీలక మలుపు

**పల్నాడు జిల్లా:** మాచర్లలో మహిళపై జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, ప్రియుడే అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు. నిందితుడికి ఎవరు సహకరించారనే అంశాన్ని పరిశీలిస్తూ, పోలీసులు మరిన్ని దర్యాప్తు చర్యలు చేపట్టారు. కాగా, మాచర్లలో ఒంటరిగా ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగినిపై దుండగుడు అత్యంత కిరాతకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గత గురువారం చోటుచేసుకుంది. మంచి నీళ్లు కావాలంటూ దుండగుడు బాధితురాలి ఇంట్లోకి ప్రవేశించి, ఆ తర్వాత కత్తితో బెదిరించి ఆమెపై దాడికి దిగాడు. బాధితురాలి కాళ్లుచేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు.



ప్రస్తుతం.. బాధితురాలు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందు తున్నారు. వైద్యులు ఆమె పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా పోలీసులు నిందితుడిని ప్రాథమికంగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.

# సీఎం భార్యపై పాస్‌పోర్ట్ ఆరోపణలు.. పవన్ ఖేడా ఇంటికి పోలీసులు

**న్యూఢిల్లీ:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రిణికి భూయాన్ పోలీసు కేసు పెట్టడంతో అస్సాం పోలీసుల బృందం కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా నివాసానికి మంగళవారంనాడు వెళ్లారు. రిణికి భూయాన్‌కు మూడు దేశాల పాస్‌పోర్టులు, విదేశాలతో ఆస్తులు ఉన్నాయని, వాటిని అఫిడవిట్‌లో సీఎం వెల్లడించకుండా దాటిపెట్టారని పవన్ ఖేడా ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రిణికి భూయాన్ ఖండించారు. ఆయనపై పోలీసు కేసు పెట్టారు. దీంతో అస్సాం పోలీస్ టీమ్ పవన్ ఖేడాను ప్రశ్నించేందుకు నిజాముద్దీన్ ఏరియా పోలీసులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. పవన్ ఖేడా అక్కడ లేకపోవడంతో ఆయన కోసం వేచిచూస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో లేరని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. వివాదం ఏమిటి యూఏఈ, ఆంటిగ్వా బార్బుడా, ఈజిప్ట్ నుంచి హిమంత బిశ్వ శర్మ భార్య పేరుతో మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని ఇటీవల జరిపిన మీడియా సమావేశంలో పవన్ ఖేడా ఆరోపించారు. జీవితమంతా ముస్లింలపై విద్వేషంతోనే హిమంత గడిపారని, కానీ ఆయన భార్య రెండు ముస్లిం దేశాల నుంచి పాస్‌పోర్టులు కలిగి ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత దేశం నుంచి పారిపోయేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. హిమంత భార్యకు దుబాయి, యూఎస్ రాష్ట్రం వయోమింగ్‌లో సొంతంగా రెండు ఆస్తులు



ఉన్నాయని కూడా ఆరోపించారు.

పవన్ ఖేడా ఆరోపణలు హిమంత బిశ్వా శర్మ తోసిపుచ్చారు. ప్రజలు తమకు మరోసారి చారిత్రక తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండటంతో పవన్ ఖేడా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, సత్యం బయటపడి ఆయన తప్పుడు ప్రచారానికి ప్రచారానికి తెరపడుతుందని, ఆయన జైలుకు కూడా వెళ్లొచ్చని అన్నారు. రిణికి భూయాన్ సైతం తనపై పవన్ ఖేడా చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. భారత్ ఎటువంటి ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, తనకు మూడు పాస్‌పోర్టులు ఉండటం అబద్ధమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు.

# దేశంలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం.. స్కైమెట్ వెల్లడి

**న్యూఢిల్లీ:** భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. నైరుతి రుతువపనాలు కొనసాగే వర్షాకాలం రెండో భాగమైన జూన్-సెప్టెంబర్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల కాలంలో దీర్ఘకాలిక వర్షపాతం సగటున 868.6 మిల్లీమీటర్లు కాగా, అందులో 94 శాతం వర్షాలు మాత్రమే పడే అవకాశాలున్నాయని తెలిపింది. 2026 వర్షాకాలం సీజన్‌లో నమోదయ్యే వర్షపాతం అంచనాలను భారత వాతావరణ శాఖ వచ్చే వారంలో విడుదల చేయనుంది.

భారత్‌లో ఏడాదిలో నమోదయ్యే వర్షపాతంలో దాదాపు 70 శాతం వరకూ నైరుతి రుతుపవనాల వల్లే సాధ్యమవుతుంటుంది. నైరుతి రుతుపవనాలు జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ వరి, పత్తి, చెరుకు సహా ఖరీఫ్ పంటల సాగుకు కీలకమవుతాయి. సాధారణంగా జూన్



1 లేదా మొదటి వారంలో కేరళను రుతుపవనాలు తాకి, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశమంతటా విస్తరిస్తాయి. కాగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ వచ్చే ఈశాన్య రుతుపవనాలు స్వల్పకాలికమే అయినా అగ్నేయ భారతదేశానికి, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఈ వర్షాలు కీలకం. శీతాకాలంలో మధ్యధరా ప్రాంతం నుంచి వచ్చే అల్పపీడన వ్యవస్థల కారణంగా తేలిక పాటి నుంచి భారీ వర్షాలు, మంచు కురియడానికి కారణమవుతుంటాయి.

# బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

**బైరక్‌పుర్:** కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. 'పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఇవ్వకుండా ఉండాల్సింది. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు ముక్కలైనప్పుడు ఆ పరిణామాలను వాళ్లు చవిచూశారు. ఈసారి కనుక బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ భగవంతుడికే తెలియాలి' అని రాజ్‌నాథ్ చురకలు వేశారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని



బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటనలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా అని నిలదీశారు.

# వందేభారత్ రైలు ఆహారంలో పురుగు.. తయారీ సంస్థకు రూ.10 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ:** వందేభారత్ రైళ్లలో ప్రయాణికులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఇప్పటికే అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ అప్పు డప్పుడూ నాణ్యత, శుభ్రత లేని ఆహారం, పురు గులతో కూడిన ఆహారం అందిస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల ఒక ప్రయా ణికుడికి వందేభారత్ రైలులో అందించిన ఆహారంలో ఏకంగా ఒక పురుగు కనబడింది. దీంతో షాక్‌కు గురైన ప్రయాణికుడు దీన్ని వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ అయింది. దీనిపై స్పదించిన ఐఆర్‌టీసీ (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) సంస్థ ఫుడ్ కాంట్రాక్టర్‌కు భారీ జరిమానా విధించింది. ఆదిత్య దిద్వానియా అనే ప్రయాణికుడు అహ్మదాబాద్ నుంచి ముంబైకి వందేభారత్ రైలులో ప్రయాణించాడు. ఈ సందర్భంగా అతడికి రైలులో ఆహారం అందించారు. అయితే, అతడికి అందించిన ఆహారం తింటుండగా మధ్యలో ఒక పురుగు కనపడింది. అలాగే, తనతోపాటు అదే





కోచ్‌లో ఇంకొకరికి కూడా అలాగే పురుగులు వచ్చాయి. దీంతో ఆ కోచ్‌లో ఇతరులు ఎవరూ ఆహారం తీసుకోలేదని తెలిపాడు. ఇక, ఈ అంశానికి సంబంధించి వీడియో తీసి, అతడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. దీనికి ఐఆర్‌టీసీ స్పదించింది. ఆదిత్య దగ్గరినుంచి వివరాలు సేకరించింది. ఫుడ్ అందించిన కాంట్రాక్ట్ సంస్థకు రూ.10 లక్షల జరిమానా విధించినట్లు, కాంట్రాక్ట్ రద్దు చేసినట్లు తెలిపింది. అలాగే, వెల్లడించింది.

# ఇంటిపై రాకెట్ దాడి.. ఇద్దరు చిన్నారులు మృతి.. మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

**మణిపూర్ :** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి హింసాత్మకంగా మారింది. గుర్తు తెలియని దుండగులు జరిపిన రాకెట్ దాడి కారణంగా ఇద్దరు చిన్నారులు మరణించగా, వారి తల్లి గాయపడింది. దీంతో ఘటన జరిగిన బిష్ణు పూర్ జిల్లాలో ఆందోళనలు చెలరేగాయి. ఈ కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో అధికారులు ఇంటర్నెట్ బంద్ చేశారు. పలు చోట్ల కర్ఫ్యూ విధించారు. మణిపూర్‌లో కొన్నేళ్లుగా మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణ ఉన్న సంగతి తెలిసిందే. గతంలో ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో బిష్ణుపూర్ జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలోని మొయిరంగ్ ప్రాంతంలోని ట్రోంగ్లాబి అవాంగ్ లైకై అనే గ్రామంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత ఒక ఇంటిపై కొందరు దుండుగులు రాకెట్ దాడి చేశారు. ఈ దాడిలో



ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు పిల్లలు మరణించారు. వారి తల్లి గాయపడ్డారు. మృతుల్లో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల పాప ఉంది. ఈ దాడి ఘటనతో మరోసారి ఈ ప్రాంతంలో ఉద్రిక్తత తలెత్తింది. స్థానికులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. దగ్గర్లోని ఆయిల్ ట్యాంకులు, ట్రక్కులు తగలబెట్టారు. ఆస్తులు ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు, భద్రతా దళాలు అక్కడికి చేరుకుని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో 19 వరకు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలు మరింత చెలరేగకుండా అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తప్పుడు సమాచారం వ్యాపించకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా బిష్ణుపూర్‌తోపాటు మరో నాలుగు జిల్లాల్లో ఇంటర్నెట్ బంద్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఈ ఘటనను మణిపూర్ సీఎం వై ఖేంచంద్ సింగ్ ఖండించారు. ఇంటిపై రాకెట్‌తో దాడి చేయడాన్ని తీవ్రవాద చర్యగా అభివర్ణించారు. మరోవైపు కుకీ తెగల వాళ్లే ఈ దాడి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# భారత ఆర్మీ చేతికి ఆత్మాహుతి డ్రోన్స్



**న్యూఢిల్లీ:** ఆధునిక యుద్ధ తంత్రంలో డ్రోన్స్ కీలకంగా మారాయి. గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయికి డ్రోన్స్ చేరుకున్నాయని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమ్ములపొదిలోకి మరో కీలక అస్త్రం వచ్చి చేరింది. శత్రుమూకలకు వెన్నులో వణుకు పుట్టించే ఆత్మాహుతి డ్రోన్స్‌ను (కామెకాజీ డ్రోన్స్) గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ సంస్థ సైన్యానికి తాజాగా అప్పగించింది. వీటి కోసం రూ.10 కోట్లకు గతంలో ఆర్మీ ఒప్పందం కుదర్చుకోగా తాజాగా వందల సంఖ్యలో ఈ డ్రోన్‌లను ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ డెలివరీ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.


గతేడాది డిసెంబర్‌లోనే ఈ ఒప్పందం కుదరగా అత్యవసర ప్రాతిపదికన నెలల వ్యవధిలోనే కంపెనీ ఈ డ్రోన్స్‌ను సరఫరా చేసింది. మైనస్ 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండే కఠిన వాతావరణంలో కూడా పనిచేసేలా ఈ డ్రోన్స్‌ను డిజైన్ చేశామని సంస్థ వెల్లడించింది. యుద్ధ స్థలంలోని పరిస్థితులను రియల్‌టైమ్‌లో తెలుసుకునేందుకు ఉద్దేశించిన ఫస్ట్ పర్సన్ వ్యూ డ్రోన్స్ తయారీకి కూడా ఇన్‌సైడ్ ఎఫ్‌పీవీ పేరుగాంచింది. ఏమిటీ కామెకాజీ డ్రోన్స్‌నిపుణులు చెప్పే దాని ప్రకారం, ఏఐ ఆధారిత గైడెన్స్ వ్యవస్థ ఉన్న ఈ డ్రోన్స్ 2.5 కిలోల వరకూ పేలుడు పదార్థాలను తీసుకెళ్లగలవు. 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డ్రోన్స్ 10 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ధ్వంసం చేస్తాయి. సంప్రదాయక దళాలు చేరుకోలేని ప్రాంతాల్లో అత్యధిక రిస్క్ ఉన్న మిషన్స్ కోసం వీటిని వినియోగిస్తారు. శత్రుదేశంలోని లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంగా వేగంగా దాడి చేసేందుకు ఈ డ్రోన్స్‌ను ప్రధానంగా వినియోగిస్తారని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

# నెలలో 3 రోజులు అస్పృశ్యులం కాలేం.. శబరిమల కేసులో జస్టిస్ నాగరత్న వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం అంశంపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. 9 మంది సభ్యుల ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. అయితే విచారణ సమయంలో జస్టిస్ బీవీ నాగరత్న కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో ఆర్టికల్ 17ని ప్రస్తావించడాన్ని ఆమె వ్యతిరేకించారు. ఓ మహిళగా ఆలోచిస్తే, నెలలో మూడు రోజులు మహిళలను అంటరానివారిగా చూడలేమని, నాలుగో రోజు అస్పృశ్యత లేదని చెప్పడం సరికాదన్నారు. ఆర్టికల్ 17 కేవలం ఆ మూడు రోజులకే ఎలా వర్తిస్తుందని ఆమె ప్రశ్నించారు. రుతుక్రమ వయసులో ఉన్న మహిళలు శబరిమల ఆలయంలోకి వెళ్లకూడదన్న నిబంధనపై విచారణ జరుగుతున్న సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 2018 నాటి శబరిమల తీర్పును ప్రస్తావించారు. 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు ఆలయ ప్రవేశాన్ని కల్పించకపోవడం ఒకరమైన అంటరానితనమే అవుతుందని ఆ తీర్పులో చెప్పారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ను ఉల్లంఘించినట్లే అవుతుందని అప్పటి సీజే చంద్రచూడ్ అన్నారన్నారు. అయితే తుషార్ మెహతా చేసిన వ్యాఖ్యలను జస్టిస్ నాగరత్న తప్పుపడుతూ.. శబరిమల కేసులో ఆర్టికల్ 17 అప్లై అవుతుందంటే అప్పుడు మహిళలను అంటరానివారిగా పరిగణిస్తున్నట్లు అర్థం వస్తుందని, దీని పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. శబరిమల కేసు వాదిస్తున్న ధర్మాసనంలో.. జస్టిస్ నాగరత్న ఒక్కరే మహిళా న్యాయమూర్తి కావడం గమనార్హం. శబరిమల కేసులో ఎలా ఆర్టికల్ 17 గురించి వాదించారో అర్థం కావడం లేదని, ఓ మహిళగా ఆలోచిస్తే, ప్రతి నెల మూడు రోజుల పాటు అస్పృశ్యత ఉండదని, ఇక నాలుగో రోజు అంటరానివాళ్లం కాదన్న భావన సరైంది కాదన్నారు. అయితే తానేమీ రుతుక్రమ సమస్య గురించి మాట్లాడడం లేదని తుషార్ మెహతా క్లారిటీ ఇవ్వబోయారు. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం అనేది రుతుక్రమ సమస్యకు సంబంధించినది కాదు అని, కేవలం వయసు సంబంధిత మెహతా అన్నారు.

# శబరిమలలోకి మహిళల ఎంట్రీ.. ఆంక్షలను సమర్థించిన కేంద్రం



**న్యూఢిల్లీ:** శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదు అని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతావినిపించారు.

# వలస కార్మికులకు ఊరట.. 5 కిలోల సిలిండర్ల కోటా రెట్టింపు





**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా 5 కిలోల చిన్న ఎల్‌పీజీ సిలిండర్లకు ఆదరణ పెరిగింది. ఈ నేపథ్యంలో 5 కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ సరఫరాను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది కేంద్రం. రాష్ట్రాలకు కేటాయించే ఎఫ్‌టీఎల్ సిలిండర్ల కోటాను రెట్టింపు చేసింది. మార్చి 21 నాటి ఉత్తర్వుల్లోని 20 శాతం పరిమితిని సడలిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గత నెల 2, 3 తేదీల్లో జరిగిన సగటు సరఫరా ఆధారంగా రెట్టింపు కోటా కేటాయించింది కేంద్రం. ఈ రకమైన సిలిండర్లను కేవలం వలస కార్మికులే అధికంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వారికి అనుగుణంగా ఈ వెసులుబాటు కల్పించింది. ఈ నిల్వ సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వాలు, పౌర సరఫరాల శాఖల ఆధీనంలో ఉండనున్నాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల సమన్వయంతో కార్మికులకు పంపిణీ చేయనున్నారు. వలస కూలీల ఇబ్బందులను తొలగించేందుకు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశించింది.

అయితే.. వినియోగదారులు చెల్లుబాటయ్యే గుర్తింపు పత్రాలు చూపించడం ద్వారా సమీపంలోని ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఈ సిలిండర్లను తీసుకోవచ్చు. దీనికోసం ఎలాంటి నివాస ధ్రువీకరణ పత్రం అవసరం లేదు. దీంతో మార్చి 23 నుంచి ఇప్పటివరకు సుమారు 6.6 లక్షల సిలిండర్లు విక్రయించినట్లు కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 4న ఒక్కరోజులోనే సుమారు 90వేల సిలిండర్లు అమ్ముడయ్యాయి. మరోవైపు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత నెల నుంచి ఇప్పటివరకు సుమారు 50 వేలకు పైగా నిల్వఉంచిన సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

బుధవారం, ఏప్రిల్ 08, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# రికార్డు బ్రేకర్‌కు అసలైన పరీక్ష.. యార్కర్ కింగ్‌కు పవర్ స్ట్రోక్ చూపిస్తాడా



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో అదరగొడుతున్న వైభవ్ సూర్యవంశీ అసలైన పరీక్ష ఎదురవ్వనుంది. తొలి రెండు మ్యాచుల్లో ధనాధన్ ఆటతో ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టించిన ఈ చిచ్చరపిడుగు నేడు జస్ప్రీత్ బుమ్రా ఎదుర్కోనున్నాడు. పవర్ ప్లేలో పవర్ స్ట్రోక్‌తో విరుచుకుపడే వైభవ్ .. మేటి బ్యాటర్లను సైతం వణికించే బుమ్రాను ఉతికేస్తాడా? ఆడలేక వికెట్ ఇచ్చేస్తాడా? అనేది ఆసక్తి రేపుతోంది. పంతొమ్మిదో సీజన్‌లో ఆసక్తికర పోరాటానికి మరి కాసేపట్లో తెరలేవనుంది. వరసగా రెండు విజయాలతో జోరు మీదున్న రాజస్థాన్ రాయల్స్ తమ సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌ను ఢీ కొడుతోంది. ఈమ్యాచ్‌లో అందరి కళ్లు వైభవ్ సూర్యవంశీ మీదే ఉండనున్నాయి. ఎందుకంటే అతడు తొలిసారిగా వరల్డ్ బెస్ట్ బౌలర్‌ను ఢీకొట్టబోతున్నాడు. అయితే.. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 16 బంతుల్లోనే మెరుపు అర్ధశతకం బాదిన వైభవ్.. ఆపై గుజరాత్ టైటాన్స్‌పైనా చెలరేగాడు. 237.14 స్ట్రయిక్ రేటుతోఓపెనర్ యశస్వీ జైస్వాల్‌తో కలిసి రాజస్థాన్‌కు శుభారంభాలిస్తున్న ఈ 15 ఏళ్ల సంచలనం ప్రధాన పేసర్లను అలవోకగా ఆడుతున్నాడు. గత రెండు మ్యాచుల్లో 237.14 స్ట్రయిక్ రేటుతో ఔరా అనిపించిన వైభవ్ గువాహటిలో జస్ప్రీత్ బుమ్రాను ఎలా ఎదుర్కొంటాడు? అని క్రీడాభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రపంచ స్థాయి బ్యాటర్లను ఇరుకున పెట్టే బుమ్రాను కాచుకొని.. వైభవ్ క్రీజులో నిలవడమే గొప్ప విషయం అని కొందరు, లేదు మనోడు ఇరదీస్తాడు చూడండి అని మరికొ ందరు చర్చించు కుంటు న్నారు. ఇప్పటికే ఈ లీగ్‌లో అంతర్జాతీయ బౌలర్లను ఓ ఆట ఆడుకున్న తిరుగుం డకపోవచ్చు.

# చమురు సంక్షోభం.. విమాన టిక్కెట్ల ఛార్జీలు పెంచనున్న ఎయిరిండియా.. రేపటినుంచే అమలు



చమురు సంక్షోభం ప్రభావం దేశీయ విమానయాన సంస్థలపై పడుతోంది. అంతర్జాతీయంగా విమాన ఇంధన ధరలు పెరుగుతుండటంతో టిక్కెట్ల ఛార్జీలు పెంచాలని ఎయిర్ ఇండియా నిర్ణయించింది. ఏప్రిల్ 8, బుధవారం నుంచే టిక్కెట్ల ఛార్జీల పెంపు నిర్ణయం అమలులోకి రానుంది. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్‌తోపాటు, ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ టిక్కెట్ల ఛార్జీలు కూడా పెరుగుతాయి. ప్రస్తుతానికి కొన్ని ఇంటర్నేషనల్ రూట్లలో మాత్రం ఛార్జీల పెంపు ఉండబోతుంది.

ఇరాన్ యుద్ధం కారణంగా చమురు సంక్షోభం తలెత్తిన సంగతి తెలిసిందే. హార్ముజ్ జలసంధి మూసివేయడం, ఇరాన్ సహా గల్ఫ్ దేశాల్లో చమురు కేంద్రాలపై దాడులు జరగడం కారణంగా చమురు లభ్యత తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విమాన టిక్కెట్లపై విధించే ఫ్యూయల్ ఛార్జీలు కనిష్టంగా రూ.299 నుంచి గరిష్టంగా రూ.899కి పెంచాలని ఎయిర్ ఇండియా నిర్ణయించింది. ప్రస్తుతం యుద్ధం కారణంగా ముడి చమురు ధర భారీగా పెరిగింది. విమాన ఇంధన ధరలు కూడా రెట్టింపయ్యాయి. బ్యారెల్ విమాన ఇంధన ధర ఫిబ్రవరిలో 99.40 డాలర్లు ఉండగా, గతవారం 195.19 డాలర్లు ఉంది. ఎయిర్ ఇండియా తాజా నిర్ణయం ప్రకారం నేరుగా టిక్కెట్ల ధరలు కాకుండా ఇంధన సర్‌ఛార్జీలు మాత్రమే పెరుగుతాయి. గతంలో ఈ విషయంలో ఫ్లాట్ ఛార్జీలు విధించేవారు. ఇప్పుడు దూరాన్ని బట్టి ఛార్జ్ చేస్తున్నారు.

500 కిలోమీటర్లలోపు దూరానికి అదనంగా రూ.299, 501–1000 కిలోమీటర్లలోపు దూరానికి రూ.399, 1,001–1,500 కిలోమీటర్లలోపు దూరానికి రూ.549, 1,501–2,000 కిలోమీటర్లలోపు దూరానికి రూ.749, 2,000 కిలోమీటర్లకు మించిన దూరానికి రూ.899 అదనంగా చెల్లించాలి. ఏప్రిల్ 8, ఉదయం తొమ్మిది గంటల నుంచి ఈ ఛార్జీలు అమలవుతాయి. ఇందులో పర్ సెక్టార్, పర్ ప్యాసింజర్ అనే రెండు విభాగాలుంటాయి. అంటే ఒక చోటు నుంచి మరో చోటుకు నేరుగా వెళ్తే ఒక సెక్టార్ కింద పరిగణిస్తారు. అదే ఒక ప్రయాణికుడు కనెక్ట్ ఫ్లైట్ ద్వారా రెండు వేర్వేరు విమానాల్లో వెళ్తే రెండు సెక్టార్ల కింద దానికి రెండు ఫ్యుయల్ ఛార్జీలు అమలవుతాయి. దీని ద్వారా డైరెక్ట్ ఫ్లైట్ బుక్ చేసుకుంటే తక్కువ ఛార్జీ పడుతుంది. అదే కనెక్టింగ్ ఫ్లైట్ బుక్ చేసుకుంటే, అదనంగా ఉంటుంది.

# బంగ్లాదేశ్ బోర్డు అధ్యక్షుడిగా భారత మద్దతుదారుడు.. అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డు



బంగ్లాదేశ్ మాజీ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ ఆ దేశ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. అవినీతి ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న బీసీబీకి కొత్త చీఫ్‌గా తమీమ్‌ను నియమించింది ప్రభుత్వం. అమినుల్ ఇస్లాం నేతృత్వంలోని బోర్డును రద్దు చేసిన ప్రభుత్వం మంగళవారం ఈ మాజీ ఓపెనర్‌కు పగ్గాలు అప్పగించింది. ఇటీవల భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించిన తమీమ్ బీసీబీ అధ్యక్షుడు కావడంతో బీసీసీఐతో సంబంధాలు మరింత మెరుగయ్యే అవకాశముంది. నిరుడు అక్టోబర్‌లో జరిగిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఎన్నికల్లో అవకతవకల నేపథ్యంలో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమైంది. ఎన్నికల్లో అవినీతిపై నిజాలు నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ తదుపరి బోర్డు అధ్యక్షుడిగా మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ పేరును ప్రతిపాదించింది. దాంతో, అమినుల్ ఇస్లాం బృందాన్ని తొలగించిన ప్రభుత్వం తమీమ్‌కు అధికారాలు కట్టబెట్టింది.

ప్రస్తుతం 37 ఏళ్లున్న తమీమ్ ఆ పదవికి ఎంపికైన అత్యంత చిన్న వయస్కుడిగా గుర్తింపు సాధించాడు. 11 మంది సభ్యుల అడ్‌హక్ కమిటీతో కలిసి బంగ్లాదేశ్ క్రికెట్ పురోగతికి తమీమ్ చర్యలు చేపట్టనున్నాడు.

మాజీ కెప్టెన్ మిన్హజుల్ అబెదిన్, మాజీ ఆటగాడు అతర్ అలీ ఖాన్, రష్నా ఇమాన్, మిర్జా యాసిర్ అబ్బాస్, సయ్యద్ ఇబ్రహీం, ఇస్రాఫిల్ తంజిల్ చౌదురి, సల్మాన్ ఇస్పహని, రఫికుల్ ఇస్లాం, ఫహీం సిన్హాలు సభ్యులు.

# ప్రతి విషయానికి ప్లేయర్లు స్పందించాల్సిన అవసరం లేదు: వీరేంద్ర సెహ్వాగ్



ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు. వరుస ఓటములతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వేళ.. కెప్టెన్ రహానె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఐపీఎల్ సీజన్‌లో తన స్ట్రైక్ రేట్‌పై విమర్శలు చేస్తున్న వారిపై రహానె మండపడిన సంగతి తెలిసిందే. అతడు స్పందించిన విధానం చాలామందిని ఆశ్చర్యపరిచింది. తాజాగా అతడి తీరుపై టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తం చేశాడు. విమర్శలకు సమాధానం ఇవ్వాల్సిన పని ఆటగాళ్లకు లేదంటూ హితవు పలికాడు.


కోల్‌కతా నైట్ రైడర్స్ ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా రెండింట్లో ఓడిపోయింది. కాగా సోమవారం పంజాబ్ కింగ్స్‌తో పోరు వర్షం కారణంగా రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఈ వరుస ఓటముల కారణంగా రహానె ఫామ్‌పై విమర్శలు వచ్చాయి. 'ఏదో అజెండాతో నాకు వ్యతిరేకంగా ట్రోల్స్ చేస్తున్నారు' అంటూ రహానె విమర్శకులకు బదులిచ్చాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్ కామెరూన్ గ్రీన్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడంపై అడిగిన ప్రశ్నకు.. 'నన్ను కాదు క్రికెట్ ఆస్ట్రేలియాను ప్రశ్నించండి' అంటూ సమాధానమిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై సెహ్వాగ్ స్పందించాడు.'ఆటగాళ్లు ఇవన్నీ మాట్లాడాల్సిన అవసరం లేదు. రహానె కెప్టెన్ కాబట్టి.. గ్రీన్ గురించి అడిగారు. అతడి దగ్గర సమాధానం లేకపోవడంతో క్రికెట్ ఆస్ట్రేలియాను అడగమని చెప్పాడు. ఆట విషయంలో విమర్శలు, ప్రశంసలు సహజం. అన్నింటికి తటస్థంగా ఉండాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం లేదు. సచిన్ టెండూల్కర్, అమితాబ్ బచ్చన్ వంటి వారు తమపై వచ్చిన విమర్శలను హుందాగా ఎదుర్కొన్నారు. చాలా సందర్భాల్లో వారు మౌనంగా ఉండిపోయేవారు. ఇక సచిన్ ఈ విషయంలో గొప్ప ఉదాహరణగా నిలుస్తాడు. ఒకానొక సమయంలో ఫామ్ లేకుండా ఇబ్బంది పడ్డాడు. ఓ వార్తాపత్రిక 'ఎండూల్కర్' అని రాసింది. కానీ అతడు తన ఆటతోనే సమాధానం ఇచ్చాడు. కాబట్టి.. మౌనంగా ముందుకు వెళ్లడమే మంచిదని నా అభిప్రా యం. ఒక సెంచరీ బాదేస్తే అందని నోర్లు మూతపడతాయి. అన్నింటికి సెహ్వాగ్ సూచించాడు.

# ప్రభాస్ సూర్య మల్టీస్టారర్‌కు ఆదిత్య ధర్ ప్లాన్ బాలీవుడ్‌లో జోరుగా ప్రచారాలు..



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొం దిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ప్లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట.అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా పెంచుకుంటున్నారు.

# వరుస లాభాలకు బ్రేక్.. నష్టాల్లో దేశీయ సూచీలు..



గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకు ంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి

గత సెషన్ ముగింపు (74,106)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 72 పాయింట్ల నష్టంతో 22,895 వద్ద కదలాడుతోంది సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, షేర్లు లాభాల్లో ఉన్నాయి

# పంజాబ్ కొంపముంచిన వరుణుడు.. బచాయించిన కేకేఆర్



ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు మీదున్న పంజాబ్ కింగ్స్‌కు వరుణుడు కళ్లెం వేసాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సోమవారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరగాల్సిన పంజాబ్ మ్యాచ్‌ను మింగేసాడు. దాంతో గెలవాల్సిన 2 మ్యాచ్ పాయింట్లు పంజాబ్ కింగ్స్.. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో పంచుకోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించినప్పుడే పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. ఆకాశం వైపు చూస్తూ.. గట్టిగా అరిచాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఓరి దేవుడా..మాకు మాత్రమే ఎందుకు ఇలా'అని అడిగినట్లు ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చాడు.

ఎడతెరిపి లేని వర్షం కారణంగా మ్యాచ్ మొత్తం చిత్తడిగా మారడంతో కటాఫ్ సమయం వరకు వేచి చూసిన అంపైర్లు చివరకు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. ఇక మ్యాచ్ ఆగిపోయే సమయానికి కేకేఆర్ 3.4 ఓవర్లలో 25 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్‌కు పంజాబ్ కింగ్స్ జేవియర్ బార్ట్‌లెట్ దిమ్మతిరిగే షాకిచ్చాడు. రెండో ఓవర్‌లోనే ఫిన్ అలెన్, కామెరూన్ గ్రీన్‌లను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 3 బంతుల్లోనే రెండు వికెట్లు తీసిన పంజాబ్ ఈ మ్యాచ్‌పై గట్టి పట్టు సాధించింది. ఈ క్రమంలోనే మ్యాచ్ పూర్తిగా జరిగినా.. ఐదు ఓవర్ల ఆట నిర్వహించినా పంజాబ్ గెలిచేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఏది ఏమైనా ఈ మ్యాచ్ కారణంగా కేకేఆర్ ఖాతాలో అప్పనంగా ఒక పాయింట్ వచ్చి చేరిందని ఫ్యాన్స్ సెటైర్లు పేల్చుతున్నారు. గత రెండు మ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడిన కేకేఆర్.. తాజా మ్యాచ్ రద్దవ్వడంతో పాయింట్స్ టేబుల్‌లో ఒక స్థానం ఎగబాకి 8వ స్థానంలో నిలిచింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. యాదృశ్చికమో ఏమో కానీ గతేడాది కూడా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా పంజాబ్ కింగ్స్, కేకేఆర్ మధ్య జరిగిన మ్యాచ్ కూడా వర్షంతో తుడుచుకుపెట్టుకుపోయింది. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ పూర్తవ్వగా.. కేకేఆర్ ఇన్నింగ్స్ సందర్భంగా వర్షం అంతరాయం కలిగించింది.

# ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అరెస్ట్



ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వివాదంలో చిక్కుకున్నాడు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో సిడ్నీ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వార్త సంచలనంగా మారింది. సిడ్నీలోని మారౌబ్రా ప్రాంతంలో న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ర్యాండమ్ బ్రీత్ టెస్టింగ్ నిర్వహించారు. దాన్ని గమనించిన వార్నర్ తన వాహనాన్ని చెక్ పోస్ట్‌కు ముందే పార్క్ చేశాడు. దీంతో అనుమానం వచ్చిన అధికారులు వార్నర్ దగ్గరకు వెళ్లి బ్రీత్ అనలైజర్‌తో టెస్ట్ చేశారు.

ఇందులో అతడు పరిమితికి మించి మద్యం తాగినట్లు తేలడంతో అదుపులోకి తీసుకున్నట్లు ఆస్ట్రేలియా మీడియా కథనాలు వెల్లడించాయి. పోలీస్ స్టేషన్‌లో చేసిన పరీక్షలో వార్నర్ రక్తంలో ఆల్కహాల్ స్థాయి 0.104గా నమోదైంది. ఇది ఆస్ట్రేలియాలో అనుమతించిన పరిమితికి రెండింతలు ఎక్కువగా ఉండటంతో, కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్‌పై విడిచిపెట్టారు. వచ్చే నెల కోర్టులో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

కాగా వార్నర్ ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ లీగ్‌లో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన పీఎస్ఎల్‌లో అతని భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు కరాచీ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.

అయితే వ్యక్తిగత కారణాలతో తాత్కాలికంగా ఆస్ట్రేలియాకు వెళ్లిన సమయంలో

ఈ సంఘటన జరిగింది. కాగా వార్నర్ మళ్లీ పాక్‌కి వెళ్తాడా?

లేదా? అనేది

సందేహంగా మారింది.

# విరాజ్‌పేట్‌లో ఘనంగా విజయ్ దేవరకొండ రష్మిక మందన్న రిసెప్షన్... కొడవ సంప్రదాయంలో మెరిసిన స్టార్ జంట

సుమారు నెలన్నర క్రితం రాజస్థాన్‌లో అత్యంత ప్రైవేట్‌గా వివాహం చేసుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మంధాన తాజాగా కుటుంబ సభ్యులు, బంధువుల కోసం కర్ణాటకలోని విరాజ్‌పేట్ లో ఘనంగా రిసెప్షన్ నిర్వహించారు. ఈ వేడుక కొడవ సంప్రదాయాల నడుమ అద్భుతంగా జరిగి , అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. విరాజ్‌పేట్‌లోని ప్రసిద్ధ 'సెరినిటీ హాల్'లో జరిగిన ఈ రిసెప్షన్‌లో కొడవ సంస్కృతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రష్మిక మందన్న సంప్రదాయ కొడవ శారీలో మెరిసిపోగా, విజయ్ దేవరకొండ కూడా సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. హాల్‌ను సంప్రదాయ అలంకరణలతో అలంకరించి, వేడుకకు ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. ఈ స్టార్ జంట వివాహం ఉదయ్‌పూర్‌లో అత్యంత సింపుల్‌గా, హడావుడి లేకుండా జరిగింది. ఆ వేడుకకు హాజరుకాలేని బంధువుల కోసం ఈ రిసెప్షన్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. పెళ్లి తర్వాత నెలన్నర గ్యాప్‌తో ఈ కార్యక్రమం జరగడం ప్రత్యేకంగా నిలిచింది. రిసెప్షన్‌కు విజయ్ దేవరకొండ కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. కొడగు ఆతిథ్యాన్ని అందిస్తూ, కొత్తల్లుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొడవ సంస్కృతి, సంప్రదాయ ఆహార




వంటకాలను పరిచయం చేయడం వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది. సెలబ్రిటీ కార్యక్రమం కావడంతో ఈ వేడుకను పూర్తిగా ప్రైవేట్‌గా నిర్వహించారు. కేవలం ఆహ్వానితులకు మాత్రమే అనుమతి ఉండగా, మీడియాకు ఎలాంటి ప్రవేశం లేదని తెలుస్తోంది. ఫంక్షన్ హాల్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

పెళ్లి తర్వాత మొదటిసారి పుట్టింటికి వచ్చిన రష్మిక మందన్నకు ఆమె తండ్రి మదన్ మందన్న భారీ కానుక అందించారు. కుటుంబానికి చెందిన 'సెరినిటీ' అనే ఇంటిని రష్మిక పేరుపై రిజిస్టర్ చేసి బహుమతిగా ఇచ్చారు. ఈ గిఫ్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గీత గోవిందం సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ జంట, ఇప్పుడు నిజ జీవితంలోనూ ఒక్కటై కొత్త జీవితం ప్రారంభించడం అభిమానులను ఆనందపరుస్తోంది.

# కేజీఎఫ్ స్టార్ యశ్ రావణుడి పాత్రలో నటించేందుకు కారణమిదేనట

బాలీవుడ్ నుంచి రాబోతున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ఏదైనా ఉందా అంటే అది రామాయణ నితేశ్ తివారి డైరెక్ట్ చేస్తున్న ఈ మాగ్నమ్ ఓపస్‌లో రణ్ బీర్ కపూర్ రాముడిపాత్రలో నటిస్తుంటే.. సీతగా సాయి పల్లవి నటిస్తోంది. కేజీఎఫ్ స్టార్ యాక్టర్ యశ్ రావణుడిగా కనిపిం చబోతున్నాడు. ఇటీవలే రాముడి ఇంట్రో టీజర్ నెట్టింట మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. ఇక మూవీ లవర్స్ ఫోకస్ అంతా యశ్ పోషిస్తున్న రావణ టీజర్ ఎప్పుడొస్తుందా అనే దానిపైనే ఉంది. ఇదిలా ఉంటే స్టార్ యాక్టర్ అయి ఉండి యశ్ రావణుడి లాంటి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడమేంటని అభిమానులు షాకయ్యారు. యశ్ ఇలాంటి పాత్రను ఒప్పుకోవడానికి కారణమిదేనంటూ హింట్ ఇచ్చేశాడు దర్శకుడు.



ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో నితేశ్ తివారి మాట్లాడుతూ.. రామాయణలో రావణుడిని భయంకరమైన విలన్‌గా చూపించడానికి బదులు ఆయన బలాలు, బలహీనతలు చూపించాలనుకున్నా. రావణుడిని ఒక కోణంలోనే కాకుండా మరో యాంగిల్‌లో ప్రజెంట్ చేయబోతున్నట్టు నితేశ్ తివారి చెప్పాడు. ఈ సినిమాలో కేవలం రావణుడి శక్తివంతమైన స్వభావాన్ని మాత్రమే చూపిం చడం కాదు.. ఆయన అద్భుతమైన మేధస్సు, జ్ఞానాన్ని చూస్తారు. గొప్ప యుద్ధ వీరుడిగా, సంగీత విద్వాంసుడిగా, సమర్థుడైన రాజుగా, శివుడి విధేయ భక్తుడిగా చాలా పార్శ్వాలు రావణుడిలో ఉన్నాయి. రావణుడిని కేవలం నెగెటివ్ రోల్‌లో చూపించడం కంటే ఆయనలో భిన్న కోణాలను ఆవిష్కరించడం ఉత్తమని అభి ప్రాయపడ్డాడు. రావణుడిలోని ఈ కోణా లన్నింటిని చూపించడం తనకు చాలా ముఖ్యమని.. ఎందుకంటే అవి ఒక గొప్ప పాఠాన్ని దాచిపెడతాయి.

# భక్తి, యాక్షన్ కలబోతగా అల్లరి నరేష్ 'కనకదుర్గ'.. గ్రాండ్‌గా లాంచ్ అయిన మూవీ


అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కనకదుర్గ' శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు టాలీవుడ్ నుంచి ప్రముఖులు విచ్చేశారు. మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ కొణిదెల కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిత్ర యూనిట్‌కు క్లాప్ కొట్టారు. దిల్ రాజు కుటుంబ సభ్యులు తేజస్విని, హన్షిత రెడ్డితో పాటు నిర్మాత స్వప్న దత్ కూడా ఈ వేడుకలో సందడి చేశారు. ఈ సినిమాతో అల్లరి నరేష్ తన కెరీర్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యినట్లు తెలుస్తుంది. ఒకప్పుడు కామెడీ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నరేష్, 'నాంది', 'ఉగ్రం' వంటి చిత్రాలతో తనలోని నటుడిని మరో కోణంలో ఆవిష్కరించారు. ఇప్పుడు




'కనకదుర్గ'తో ఒక హై-ఇంటెన్సిటీ డివోషనల్ యాక్షన్ డ్రామాను మన ముందుకు తీసుకు రాబోతున్నట్లు సమాచారం. జీవితంలో తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొన్న ఒక వ్యక్తి, దైవ శక్తిని కలిసినప్పుడు అతని జీవితం ఎలాంటి మలుపు తిరిగింది అనే ఆసక్తికరమైన అంశంతో ఈ కథ సాగుతుంది. బి.వి.ఎస్. రవి ఈ చిత్రానికి కథను అందించడంతో పాటు నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. కాజల్ చౌదరి కథానాయికగా కనిపించబోతున్నారు.

# 'జైలర్ 2'లో నలుగురు సూపర్ స్టార్స్: ఇండియన్ సినిమాకు కొత్త హిస్టరీ రాయనున్న మెగా మల్టీస్టారర్

సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడే కనిపించే అద్భుత కాంబినేషన్లలో ఒకటిగా 'జైలర్ 2' నిలవబోతోంది. ఒకే సినిమాలో నలుగురు సూపర్ స్టార్స్ కలిసి నటించబోతున్నారన్న వార్త సినీ వర్గాల్లో భారీ చర్చకు దారితీస్తోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, ఇప్పటికే ఘన విజయాన్ని అందుకున్న జైలర్‌కి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో రజనీకాంత్ నటనతో పాటు శివ రాజ్ కుమార్ ప్రత్యేక పాత్ర సినిమాకు అదనపు హైప్ తెచ్చింది. ఈ సీక్వెల్‌లో రజనీకాంత్‌తో పాటు మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ , బాలీవుడ్ స్టార్ షారూఖ్ ఖాన్ , కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కలిసి కనిపించనున్నట్లు సమాచారం. ఈ స్థాయి కాంబినేషన్ ఒకే సినిమాలో రావడం చాలా అరుదు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ జోరుగా సాగుతోంది. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ ఈ



షెడ్యూల్‌లో పాల్గొంటున్నారని, ఆయనకు సంబంధించిన కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే మోహన్‌లాల్‌పై కూడా కీలక సీన్స్ పూర్తి చేశారు. 'జైలర్ 2'ను హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. నలుగురు సూపర్ స్టార్స్ ఉండటంతో భారీ యాక్షన్ సన్నివేశాలు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయి. ఈ చిత్రానికి సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. 'జైలర్' విజయంతో ఈ సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. నలుగురు స్టార్ హీరోలు కలిసి నటించడంతో ఓపెనింగ్స్ రికార్డ్ స్థాయిలో ఉండే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాను 2026 ఆగస్టులో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మెగా మల్టీస్టారర్‌తో మరోసారి రజనీకాంత్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తారనే కనిపిస్తోంది.

# 'జైలర్ 2' నుంచి తప్పుకున్న షారుఖ్ ఖాన్.. కారణం అదేనా



సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ సీక్వెల్ 'జైలర్ 2' గురించి ఒక ఇంట్రెస్టింగ్ వార్త ప్రస్తుతం బీటౌన్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్‌ను సంప్ర దించగా.. ఆయన ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి కలయికపై భారీ అంచనాలు నెలకొన్నప్పటికీ.. డేట్స్ అడ్జస్ట్ కాకపోవడం లేదా ఇతర కారణాల వల్ల షారుఖ్ మరియు చిత్ర బృందం పరస్పర అంగీకారంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో షారుఖ్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో సుమారు ఐదు రోజుల పాటు కనిపిస్తారని అంతకుముందు ప్రచారం జరిగింది.

షారుఖ్ తప్పుకోవడంతో ఇప్పుడు ఆ పాత్ర కోసం దర్శకుడు నెల్సన్ మరో అగ్ర హీరోను వెతికే పనిలో పడ్డారు. ఈ క్రమంలో టాలీవుడ్ సీనియర్ సూపర్ స్టార్ నందమూరి బాలకృష్ణ పేరు బలంగా వినిపిస్తోంది, అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సీక్వెల్‌లో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన షూటింగ్ భాగాన్ని ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అలాగే కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

# త్రిష రిటైర్మెంట్ గుసగుసలు .. గట్టిగా ఇచ్చి పడేసిన చెన్నై చంద్రం

దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ గురించి సంచలన వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమె తన సుదీర్ఘ సినీ ప్రయాణానికి త్వరలోనే ముగింపు పలకబోతున్నారనే ప్రచారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులను మాత్రమే పూర్తి చేస్తూ, కొత్త సినిమాలకు సంతకం చేయకపోవడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న విశ్వంభర చిత్రం ఆమె కెరీర్‌లో చివరి సినిమా కావొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రముఖ సినీ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్ట్ చిత్ర లక్ష్మణన్ తన 'టూరింగ్ టాకీస్' ఛానెల్‌లో చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత ఊతమిచ్చాయి. త్రిష ఇకపై సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నారని, కొంత మంది నిర్మాతలు తనకు ఈ విషయాన్ని వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ వార్తలపై స్పందించిన త్రిష..అవును నేను సినిమాలు మానేసి ఒక పెద్ద వ్యాపార వేత్తని వివాహం చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఆలోచనలకి ఈ సమాధానం సరిపోతుందా, మీరు వార్తలు రావడానికి ఇది సరిపోతుందా..లేక ఇంకేదైన స్టఫ్ కావాలా అంటూ త్రిష గట్టిగా కౌంటర్ ఇచ్చింది. ఇక ఇదిలా ఉంటే తమిళ స్టార్ విజయ్.. త్రిష సంబంధంపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వస్తున్నాయి. వీరిద్దరూ లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నారనే ప్రచారం, అలాగే విజయ్ వ్యక్తిగత



జీవితానికి సంబంధించిన వార్తలు కూడా ఈ రిటైర్మెంట్ గాసిప్‌కు మరింత ఊతమిచ్చాయి. ఇటీవల ఒక వివాహ వేడుకలో ఇద్దరూ ఒకే తరహా దుస్తుల్లో కనిపించడం, అక్కడి నుంచి కలిసి వెళ్లడం వంటి సంఘటనలు మీడియా దృష్టిని ఆకర్షించాయి. అయితే ఈ విషయాలపై వచ్చిన ప్రశ్నలకు త్రిష ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం మరింత అనుమానాలకు దారితీసింది. కాగా, త్రిష నటించిన కరుప్పు(తెలుగులో 'వీరభద్రుడు') విడుదలకు సిద్ధంగా ఉంది. ఫాంటసీ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలోకనిపించనున్నారు.

# 1960 బాంబే మాఫియా నేపథ్యంలో 'మట్కా కింగ్'.. ఆసక్తికరంగా ట్రైలర్

బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ ప్రధాన పాత్రలో నటించిన పీరియడ్ క్రైమ్ డ్రామా 'మట్కా కింగ్' ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఏప్రిల్ 17 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్న ఈ వెబ్ సిరీస్ నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.


ట్రైలర్ చూస్తుంటే.. ఈ వెబ్ సిరీస్ 1960వ దశకంలో బొంబాయిలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కినట్లు తెలుస్తుంది. బ్రిజ్ భట్టీ (విజయ్ వర్మ) అనే ఒక సామాన్య కూలీ, కేవలం ధనవంతులకే పరిమితమైన జూదాన్ని సామాన్యులకు కూడా అందు బాటులోకి తెచ్చి, 'మట్కా' అనే కొత్త సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు అనేదే ఈ కథ. తన ఆశయం కోసం అతను ఎదుర్కొన్న సవాళ్లు, రాజకీయం మరియు మాఫియాతో సాగించిన




పోరాటం ఇందులో చూపించబోతున్నారు మేకర్స్. ఇందులో విజయ్ వర్మతో పాటు కృతికా కమ్రా, తమ్హంకర్, సిద్ధార్థ్ జాదవ్, గుల్షన్ గ్రోవర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు. సైరాట్ వంటి బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు నాగరాజు మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా సిద్దార్థ్ రాయ్ కపూర్, నిర్మిస్తున్నారు.

# ఆధ్యాత్మిక సేవలో అంబానీ వారసుడు.. గురువాయూర్, రాజరాజేశ్వరం ఆలయాలకు రూ.18 కోట్ల సాయం

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ కేరళలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి, ఏనుగుల సంక్షేమానికి భారీ విరాళం ప్రకటించారు. పవిత్రమైన గురువాయూర్ మరియు రాజరాజేశ్వరం దేవాలయాలను సందర్శించిన ఆయన, మొత్తం 18 కోట్ల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా రెండు దేవాలయాలకు చెరో 3 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 6 కోట్ల రూపాయలను తక్షణ విరాళంగా అందజేశారు. అలాగే చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాజరాజేశ్వరం ఆలయ తూర్పు గోపుర పునరుద్ధరణ పనుల కోసం మరో 12 కోట్ల రూపాయలను కేటాయించాడు. దాదాపు రెండు శతాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న ఈ పురాతన గోపురాన్ని పునరుద్ధరించడం భక్తులకు మరియు ఆలయ అధికారులకు ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది.



ఆలయ సందర్శనలో భాగంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావని, అవి మన విశ్వాసాన్ని, సామాజిక స్పృహను, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని ప్రతిబింబించే సజీవ సంస్థలని పేర్కొన్నాడు. మన పవిత్ర వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు వివరించారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567